




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 25, జూలై, 2025





# కొత్తగూడెం గొంతుకనవుతా

- దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి
- ప్రజా ఉద్యమానికి నా జీవితం అంకితం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- పట్టణంలో భారీ ర్యాలీ
- ఎరుపెక్కిన గూడెం వీధులు



కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)- దేశప్రజల మనుగడుకు కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు నృత్యాలతో అలరించారు. పట్టణంలోని అన్ని కార్మిక వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తగూడెం వీధులన్నీ ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సభా ప్రాంగణం వద్ద అరుణ పతాకాన్ని కూనంనేని ఆవిష్కరించిన అనంతరం అమరులకు నివాళ్లర్పించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఈ ప్రాంతంతో 45 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో అనేక ఆటుపోట్లు చవిచూసి ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు.



## పల్లెలో ప్రారంభమైన

# తీజ్ వేడుకలు

- గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్
- తండాల్లో మొదలైన సందడి
- పెళ్లి కాని యువతుల ఆశల వేదిక
- తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - లంబాడీలు జరుపుకొనే అతి ముఖ్యమైన పండుగల్లో తీజ్ (మొలకల పండుగ) ప్రత్యేకమైంది. ఆనాదిగా వస్తున్న ఆచారాలు, వేషధారణలు పాశ్చాత్య పోకడలతో మరుగున పడుతున్నప్పటికీ గిరిజనులు మాత్రం ఏటా తీజ్‌ను ఘనంగా నిర్వహించుకుంటూ తమ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారు. ఆషాఢ మాసం చివరివారం నుంచి శ్రావణ మాసం రెండో వారం వరకు తండాల్లో తీజ్ కోలాహలం ఉంటుంది.తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు నియమనిష్టలతో సేవాలాల్ మహారాజ్, దండి మేరామాయాడీలను పూజిస్తారు.










# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర


వివరాలు 3 లో..


- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి :మంత్రి పొంగులేటి
- ఉత్సాహపూరిత వాతావరణంలో ఐజెయు జిల్లా మహాసభ
- హాజరైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ, రాంనారాయణ

ఖమ్మం బ్యూరో /వైరా సూర్య మేజర్ న్యూస్ : సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని మీరందిస్తున్న సమాచారాన్ని నిరంతరం పరిశీలించి తగు సూచనలు చేయడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జర్నలిజం సమాజహితం కోరాలని జర్నలిస్టుగా పనిచేసేందుకు దక్కిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి - వందలాది మంది జర్నలిస్టులు మహాసభకు తరలి వచ్చారు.



# ఈ నెల 26న దిశా సర్వసభ్య సమావేశం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐడిఓసి కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ,జడ్పీ చైర్మన్, శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 25, జూలై, 2025

# కొత్తగూడెం గొంతుకనవుతా








మొదటి పేజీ తరువాయి

కమ్యూనిస్టు ఐఖ్యబలంతో అనేక కాలనీలను నిర్మించామని, ఇప్పుడు ఆ కాలనీల్లో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు తన పై ఉన్న ప్రేమానురాగాలకు కట్టుబడి ఉంటాని, తన పై నమ్మకంతో ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కేంద్రంలోని నరేద్రమోడి సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, వాటిని తప్పికొట్టాలన్నారు. మోడిపాలకు వ్యతిరేకంగా ఈనెల 9న ఇచ్చిన సమ్మె పిలుపు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే అంశమని, వేలాది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని చెప్పారు. ఓట్ల రాజకీయాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించేవారిని జైళ్లలో పెడుతూ ఇడి, సిబిసిఐడి పేరిట దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో అతితక్కువ శాతం ఓట్లు వచ్చిన వారే పాలిస్తున్నారని, ఎన్నికల్లో దామాషా పద్ధతిలో ఓట్లను లెక్కించి దాని ప్రకారమే పదవులు ఇవ్వాలన్నారు. కొత్తగూడెం పూర్తిగా పారిశ్రామిక ప్రాంతమని, ఇక్కడి అనేక మంది కార్మికులు జీవనం సాగిస్తుంటారని, కార్మికుల శ్రేయస్సుకు కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు మార్గం సుగుమమైందన్నారు. కాలనీలు, తండాలు, బస్తీల్లో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామని, అందుకు పనులు కూడా సాగుతున్నాయన్నారు. పలు రకాల నిధులను తెప్పించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో జరగబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీని అగ్రభాగాన నిలిపి కొత్తగూడెంలో ఎర్రజెండాను మరోసారి ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. సిపిఐ పోరాటాల ఫలితంగా 1 లక్ష 50 వేల ఎకరాలకు పోడు భూములకు పట్టాలొచ్చాయని, ఎంతో కాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కలను త్వరలో నెరవేరుస్తామని, ఇప్పటికే స్థల సమీకరణ జరిగినందున దానిని వీలైన పద్దతిలో ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిజానికి అంతంలేదని, ఎర్రజెండా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటుందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం చిరస్మరణీయంగా ఉందని, రాబోయే వందేళ్లపాటు పేదల పక్షానే పోరాటాలు చేస్తుందని చెప్పారు. స్థానిక ఎన్నికల సమరానికి ప్రతీ కమ్యూనిస్టు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాసరావు, రమణమూర్తి, వంగా వెంకట్, లక్ష్మీ పతి, వీరస్వామి, కందుల భాస్కర్, గెద్దాడ నగేష్, కరీష రత్నకుమారి, గడ్డం రాజయ్య, లక్ష్మీ, భాగం మాధవరావు, దారా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు ఈసఫ్, మాచర్ల శ్రీనివాస్, చారీ, విజయ్,మునిగడప పద్మ, ధర్మరాజు, నెరేళ్ల రమేష్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలో ప్రారంభమైన తీజ్ వేడుకలు




మొదటి పేజీ తరువాయి

తీజ్ పండుగ ప్రతి శనివారం మొదలై మరుసటి ఆదివారం (తొమ్మిదిరోజు)తో ముగుస్తుంది. జాతేర్ అమ్మాయిలు, వడ్తియా అబ్బాయిలకు (వివాహానికి అనుమతులు ఉన్న రెండు వర్గాలు) మధ్య జరిగే తియ్యని అనుబంధాల వేడుకకు తీజ్ ప్రతీకగా నిలుస్తుంది. సంబురాలు ఇప్పటికే ప్రారంభం కాగా, తండాలన్నీ హెూరెత్తుతున్నాయి.

## తీజ్ ఇలా మొదలు.

వానకాలం ప్రారంభంలో దాటుడు పండుగ అనంత రం లేదా దసరా– దీపావళి మధ్య కాలంలో పెళ్లికాని యువతులు తండాలోని నాయక్ (తండాపెద్ద) ఇంటికి పాటలు పాడుతూ వెళ్తారు. 'కన్నాయిలోలరా నాయక్ బాపు హుస్సురా.. బేటీకి తీజ్ బోరాయేరో.. బేటీకి అస్సయిస్స లీదిరో నాయక్ బాపు హుస్సురా'.. అనే పాటపాడుతూ నాయక్ ఇంటికి చేరుకుంటారు. నాయక్ వారి కోరిక మన్నించి 'తీజ్' మొదలు పెట్టాలని ఆజ్ఞాపిస్తాడు. ఇలా మొదలైన తీజ్ సంబురాలు తొమ్మిది రోజుల పాటు ఉత్సాహంగా సాగుతాయి.

## తొలి రోజు..

తీజ్ తొలిరోజు సాయంత్రం తండాలోని పెళ్లికాని ఆడపిల్లలు గోధుమలను సేకరించి నాయకుడి ఇంటికి చేరుకుంటారు. అక్కడ గోధుమలను నానబెడుతారు. మరుసటి రోజు ఆడపిల్లలను నాయక్ పిలిపించి తీజ్ కోసం వెదురు బుట్టలను తయారు చేయాలని, ఆవుపేడతో చేసిన పిడకలు, ఇతర పదార్థాలను కలిపి దంచి ఎరువును తయారు చేయాలని ఆదేశిస్తాడు. తండా శివారు నీటి వనరు నుంచి ఇసుక, పుట్టమన్ను తెచ్చి బుట్టల్లో పోస్తారు.సాయంత్రం తండా నాయక్ ఇంటికి తల్లిదండ్రులతో కలిసి వచ్చి బుట్టలు పెట్టేందుకు మంచె వేస్తారు. ఒక్కతాటిపై వరుసక్రమం లో బుట్టలు కట్టి వాటిలో నానబెట్టిన గోధుమలు చల్లుతారు. తర్వాత చెరువునుంచి బిందెలతో నీళ్లు తెచ్చి పోస్తారు. ఇలా ఇక్కన్నుంచి తొమ్మిది రోజుల పాటు వాటిని ఎంతో పవిత్రంగా కాపాడుతారు. రోజుకు మూడు సార్లు స్నానం చేసి ఉపవాసం ఉండి నీళ్లు తెచ్చి పోస్తూ తీజ్‌ను పెంచుతారు. ఒక్కో బుట్టపై ఒక్కో యువతి పేర్లు రాస్తారు.

## ఏడో రోజు..

ఆడపిల్లలు ఉదయాన్నే శనిగలు నానబెట్టి సమీపంలోని రేగుచెట్లకు కాసిన పండ్లకు కుచ్చేందుకు వెళ్తారు.ఈ క్రమంలో ఆడపిల్లలకు వరుసైన యువకులు వారి వెంట వెళ్లి శనిగలను రేగు పండ్లకు గుచ్చకుండా అంతరాయం కలిగిస్తారు. అలా వారు కొంతసేపు సరదాగా ఆడుతారు. చివరికి అమ్మాయిలు బతిమిలాడడంతో యువకులు వదిలేస్తారు.తర్వాత యువతులు శనిగలను రేగు పండ్లకు కుచ్చి ఇంటికి వస్తారు.తర్వాత ప్రతి ఇంటి నుంచీ కొంత బియ్యం సేకరించి రొట్టెలు చేస్తారు. బెల్లం కలిపి దంచి ప్రసాదం (చుర్మో) చేస్తారు. అందులో నెయ్యి వేసి ముద్దలు కట్టి ఒకరికొకరు మార్చుకుంటారు. అనంతరం నాయక్ ఇంటికి వెళ్లి అక్కడా ముద్దలను మార్చుకుంటారు. తర్వాత ముద్దలను తీజ్ బుట్టల ముందు పెట్టి రాత్రంతా డప్పు చపుళ్ల మధ్య పాటలు పాడుతూ నృత్యం చేస్తూ సందడిగా గడుపుతారు.

## ఎనిమిదో రోజు..

ఆడపిల్లంతా కలిసి నాయక్ ఇంటికి వచ్చి అక్కడి నుంచి చెరువు వద్దకు వెళ్లి ఎర్ర మట్టి సేకరిస్తారు. మట్టితో మగ మనిషి, ఆడ మనిషి (సేవాభాయా, దండిమేరామా ప్రతిరూపాలు) బొమ్మలను తయారు చేస్తారు. వాటిని గణ్‌గోర్‌గా పిలుస్తారు. సంప్రదాయ దుస్తులు వేసి అందంగా ముస్తాబు చేస్తారు. తర్వాత నాయక్ ఇంటికి చేరుకొని బియ్యం, బెల్లంతో కలిపిన ప్రసాదం (లాప్సీ) ముద్దలుగా చేసి బుట్టల ఎదుట పెడుతారు. తర్వాత మోదుగాకులతో ఐదు దోనలు చేసి అందులో కొంత తీజ్ పోసి వాటిని కూడా బుట్టల ముందు పెడుతారు.అనంతరం గణ్‌గోర్‌ను తీసుకు వచ్చేందుకు డప్పుచప్పుళ్లతో వెళ్తారు.అక్కడ ఆడిపాడి ఆనందోత్సాహాలతో సాయంత్రం వరకు నాయక్ ఇంటికి తెస్తారు.గణ్‌గోర్‌ను తెచ్చేందుకు ఆడపిల్లలు వెళ్లిన సమయంలో కొంత మంది యువకులు తీజ్ బుట్టల వద్ద పెట్టిన దోనలను ఎత్తుకెళ్తారు. అక్కడికి చేరుకున్న ఆడపిల్లలు దోనలు ఏవని యువకులను అడుగుతారు. వాటని ఇవ్వాలని వేడకుంటారు. చాలాసేపు బతిమిలాడాక యువకులు దోనల ఆచూకీ చెబుతారు. వాటిని తీసుకొని ఆడపిల్లలు అక్కడికి తెచ్చిన గణ్‌గోర్‌లతో కలిపి పీటలపై పెడతారు.మళ్లీ వాటిని యువకులు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నిస్తారు. ఆ సమయంలో యువతీ యువకుల మధ్య సరదా ఆట ఉంటుంది. అనంతరం బంధంలోని ఇద్దరు ఆడపిల్లలు నైవేద్యాన్ని నిప్పుల్లో వేసి భోగ్ ఇస్తారు. అలా రాత్రంతా ఆటాపాటలతో గడుపుతారు.

## పడుచులదే ప్రధాన పాత్ర

బంజారాల సంస్కృతికి ప్రతీక అయిన ఈ పండుగను లంబాడీలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు.ఈ ఉత్సవాల్లో పడుచులే ప్రధాన పాత్రధారులుగా ఉంటారు. ఆడపిల్లలు మంచి వరుడితో పెళ్లి జరగాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ రోజులపాటు ఉత్సాహంగా పండుగ చేసుకుంటారు.


## ఇదీ నేపథ్యం..

పూర్వం మహారాష్ట్రలోని పోరియాగఢ్ ప్రాంతంలో దండిమేరామా (దేవత) ఉండేదనీ, ఆ ప్రాంతంలో పశువులను కాసే సేవాభాయా (దేవుడు) రూపం చూసి దండిమేరామా ఆకర్శితురాలై తన ప్రేమను తెలిపేందుకు గోధుమ మొలకలతో కూడిన తీజ్ పోసి జెండా కట్టి, ఆడపిల్లలతో కలిసి ఆడిపాడి తన ఇష్టాన్ని వ్యక్తం చేసినా దండిమేరామా అంగీ కరించక తనపని తాను చేసుకొని పోయేవాడనీ, ఇలా ఇద్దరూ పవిత్రంగా ఉండడం వల్లే తమ ఆరాధ్య దేవుళ్లు అయ్యారని గిరిజన పెద్దలు చెబుతుంటారు. దండిమేరాయా, సేవాభా యా తమ ఇలవేల్పుగా చేసుకుని పూజలు చేస్తుంటారు. ఇలా సేవాభాయా ప్రేమను పొందేందుకు దండిమేరామా చేసినట్లు గానే గిరిజన ఆడపిల్లలు తీజ్ పండుగ నిర్వహిస్తుంటారు. సేవాభాయా లాంటి గుణవంతుడు, రూపవంతుడు భర్తగా రావాలని కోరుతూ సంబురాలు చేసుకుంటారు.

## చివరి రోజు ఘనంగా నిమజ్జనం..

తొమ్మిదో రోజు పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఉదయాన్నే తండా నాయక్ సేవాభాయా పేరుతో ఇంట్లో వేప చెట్టుకు పెద్ద జెండా కడుతాడు. లాప్సీ వండి కడావో చేస్తారు. సేవాభాయాకు కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పిస్తారు. దండిమేరామా పేరు మీద యాటను కోసి పండుగ చేసుకుంటారు. సాయంత్రం తండావాసులను నాయక్ పిలుస్తాడు. సన్నాయి డప్పు చప్పుళ్లతో జెండా వద్ద, గోధుమ బుట్టల వద్ద కొబ్బరికాయలు కొట్టి బుట్టలను కిందికి దించుతారు. అనంతరం ఏ అమ్మాయి బుట్టను ఆ అమ్మాయికి ఇస్తాడు. ఈ క్రమంలో పెళ్లి కాబోతున్న ఆడపిల్లలు వాటిని నిమజ్జనం చేసేందుకు నిరాకరిస్తారు. దీంతో వారికి తండా పెద్దలు నచ్చజెప్పి, పెళ్లి ప్రాధాన్యతను వివరిస్తారు. తర్వాత ఆడపిల్లలంతా కలిసి పెద్దలను వరుసలో కూర్చోబెట్టి బుట్టల్లో తీజ్‌ను కొంత తెంచి పెద్దల పాకిడి (రుమాలు)లో పెట్టి ఆశీర్వాదం తీసుకుంటారు. తండానాయక్ ఇంటి వద్ద చిన్నాపెద్దా తేడాలేకుండా నృత్యం చేస్తారు. తర్వాత తీజ్ బుట్టలను నిమజ్జనానికి తీసుకెళ్తారు. మధ్యలో యువకులు చిన్నచిన్న పీటలతో ఆటలాడతారు. చెరువు వద్దకు తీసుకెళ్లాక అమ్మాయిలు ఆ పీటలపై యువకుల కాళ్లను కడుగుతారు. ఆ తర్వాత అమ్మాయిల కాళ్లను యువకులు కడుగుతారు. అనంతరం అమ్మాయిల అన్నలు, తమ్ముళ్లు తీజ్‌ను చెరువులో నిమజ్జనం చేసి తండానాయక్ ఇంటికి చేరుకుంటారు. మళ్లీమళ్లీ తీజ్ ఇలాగే కొనసాగాలని కోరుతూ సంబురాలు చేసుకుంటారు. దీంతో తీజ్ పండుగ ముగుస్తుంది.

# ఉద్దీపకము 2 వ వర్క్ బుక్‌ను ఆవిష్కరించిన ఏటీడీఓ చంద్రమోహన్..






**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పార్కల గండి బాలుర ఆశ్రమ పాఠశాలలోఉద్దీపకము 2 వర్క్ బుక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడియా రవికుమార్ ఆధ్వర్యంలో ఏటిడిఓ చంద్రమోహన్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా మేధస్సు పెంచే క్రమంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉద్దీపకము 2 వర్క్ బుక్ ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గిరిజన విద్యార్థుల కోసం ఉద్దీపకము 1,2, పుస్తకాలను చదవడం పట్ల ఇంగ్లీషు తెలుగు రాయడం చదవడం చాలా సులువు అవుతుందన్నారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు విద్యార్థులు బాగా చేయగలుగుతున్నారన్నారు. ఉద్దీపకము వర్క్ బుక్‌లు చదవడం పట్ల విద్యార్థుల సామర్థ్యం బయటపడుతుందని ఉద్దీపకము 1 వర్క్ బుక్ ఆవిష్కరణ అనంతరం ఆశ్రమ పాఠశాలలలో అడ్మిషన్లు పెరిగాయని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రధానోపాధ్యాయులు లావుడియా రవికుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉద్దీపకము లాంటి పుస్తకాన్ని తయారు చేయించిన భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్, డిడి మణెమ్మలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్వీపకము2 పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ లో గురువారం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భారత రాంబాబు, చల్ల రాంబాబు, భూపతి నరసింహారావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, అప్పారావు, పానుగంటి రాఘవులు, వడ్డే సత్యం, పుచ్చకాయల చెన్నారెడ్డి, గుడిమెట్ల శ్రీకాంత్, ఓరగంటి హుసేన్, కార్యకర్తలు, అభిమానుల, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలక పాత్ర







మొదటి పేజీ తరువాయి

మహాసభను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ 40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టు మిత్రులు నాకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందించారన్నారు. దేశంలో నాలుగు ప్రధాన వ్యవస్థల్లో మీడియా ఒకటని అన్ని వ్యవస్థలు గాడి తప్పినట్లే మీడియా కూడా గాడి తప్పిందని నిబద్ధతతో పని చేసి తిరిగి వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గతంలో కృషి చేశానని మరో మారు సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత మంత్రులతో మాట్లాడతానని అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి – తీసుకెళ్తానన్నారు. ఐజెయు జర్నలిస్టు పక్షాన నిలబడి మరింత బలపడాలని తుమ్మల ఆకాంక్షించారు.

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి పొంగులేటి

జర్నలిస్టులు నేను అధికారంలో ఉన్నా లేకపోయినా నేను రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుంచి వెన్నంటి నిలిచారని వారి సమస్యలా –పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. –టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రిడేషన్లు, హెల్త్ కార్డులకు సంబంధించి అతి త్వరలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో జర్నలిస్టు సంఘాలతో కూర్చుని అక్రిడేషన్లకు సంబంధించి విధి విధానాలు – రూపొందిస్తామని ఆయన తెలిపారు. అక్రిడేషన్ల సమస్య పరిష్కారమైతే హెల్త్ కార్డుల సమస్య కూడా పరిష్కారమవుతుందన్నారు. –సమాజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల పక్షాన ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఇందుకు సంబంధించి ఇందిరమ్మ ప్రభుత్వానికి మరో ఆలోచన లేదన్నారు. గతంలో జర్నలిస్టులు నిర్బంధాలను ఎదుర్కొన్నారని అనేక ఇబ్బందులు పడ్డారని కానీ ఈ ప్రభుత్వంలో నిర్భయంగా వార్తలు రాసే స్వేచ్ఛను కల్పిస్తున్నామన్నారు. జర్నలిస్టు ఇండ్ల స్థలాలు ఎటువంటి సమస్య లేకుండా పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతుందని పొంగులేటి తెలిపారు. జర్నలిస్టుల హక్కులకు ఎవరు భంగం కలిగించినా సహించబోమని ఆయన తెలిపారు.

### హక్కులు, సంక్షేమం కోసం పోరాటం : విరాహత్ అలీ, రాంనారాయణ

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం ఐజెయు పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ లు తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా కొనసాగుతున్న టియుడబ్ల్యూజె (ఐజెయు) అనేక హక్కులు సాధించిందని భవిష్యత్తులో మరిన్ని హక్కులు సాధించేందుకు పోరాడుతుందన్నారు. పాలకులు ఎవరైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రశేషు, మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణ మురారి, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఆహ్వాన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, ఖమ్మం జిల్లాకు చెందిన యూనియన్ నాయకులు మైసా పాపారావు, నలజాల వెంకట్రావు, కనకం సైదులు, భూపాల్, మహేందర్, నారాయణ, శివానంద, పసుపులేటి సత్యనారాయణ, మురళి, నామ పురుషోత్తం, శ్రీనివాస్, చారి, కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో బి ఆర్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కేకులు కట్ చేసి సీతారామపురం గ్రామపంచాయతీ పరిధిలో మానవీయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, బ్రెడ్ ,పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి, ఈదర సత్యనారాయణ, మర్రి మల్లారెడ్డి, కందుల కృష్ణ అర్జునరావు, వెన్న అశోక్ కుమార్, గొర్రుముచ్చు వెంకటరమణ, నక్కన బోయిన పాపారావు, చిలక వెంకట రామయ్య, భూక్య చందులాల్, శివారపు డాక్టర్ బాబు, మంద హుస్సేన్, కదారి వేణు, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా శనిగరపు శ్రీనివాసరావు, కార్యదర్శిగా కాటూరి రాము





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా మూడో మహాసభల్లో 22 మంది జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న కళాకారులతో నూతన కార్యవర్గం ఏర్పాటయింది. 9 మందితో ఆఫీస్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా సీనియర్ కళాకారుడు రామదాసు అధ్యక్షులుగా శనిగారిపు శ్రీనివాస్, పాల్వంచ ప్రధాన కార్యదర్శిగా కాటూరి రాము, పినపాక ఉపాధ్యక్షులుగా పండగ రాంబాబు, బూర్గంపాడు మేదిని లక్ష్మి, కార్యదర్శులుగా నిమ్మల రాంబాబు, కోటగుర్తి శ్రీనివాస్, కనకం కొమరయ్య, కోశాధికారిగా దార్ల లక్ష్మి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాయల బిక్షం మణుగూరు, జోడ శ్రీను లక్ష్మీదేవి పల్లి కృష్ణ, పాల్వంచ రామాచారి, బిక్కులాల్, అల్లి వెంకటేశ్వర్లు, వలవంచ కాకటి, స్వరూప, అశ్వాపురం సత్య, శ్రీను పాల్వంచ, విజయలక్ష్మి కొత్తగూడెం, ప్రజా రాజేశ్వరి పాల్వంచ, వెంకన్న, కొత్తపల్లి రామారావు, పగిడిపల్లి, సంజీవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# బచ్చల లక్ష్మయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు కోర్స రమేష్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** నల్లబండబోడు గ్రామానికి చెందిన ఆదివాసి హక్కుల ఉద్యమ నాయకుడు బచ్చల లక్ష్మయ్య కిడ్నీ సంబందించిన వ్యాధితో కొత్తగూడెం లోని ఓ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. లక్ష్మయ్య అనారోగ్యం పాలయ్యారన్న విషయం తెలిసిన అనంతారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్స రమేష్ ఆసుపత్రికి వెళ్లి లక్ష్మయ్య ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి లక్ష్మయ్య త్వరగా కోలుకోవాలని రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉసికల వెంకటేశ్వర్లు,మలకం వీరభద్రం,తాటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూలును పరిశీలించిన డిజియం



**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జేకేకాలనీ సింగరేణి హైస్కూల్ ను డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం గురువారం పరిశీలించినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ సింగరేణి హైస్కూల్లలో ప్రతివిద్యార్థి చదువుకునేలా చేయాలని అక్కడే సురక్షితంగా నేర్చుకునే వాతావరణం ఉంటుందన్నారు. మంచి సదుపాయాలు తగిన వనరులు విద్యార్థులందరికీ అందుబాటులో ఉన్నాయని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని తద్వారా తల్లిదండ్రులకు సింగరేణి సంస్థకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సాహించి తగుసలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, సింగరేణి స్కూల్ హెడ్ మాస్టర్ బి.శ్రీనివాస్, ఇన్చార్జ్ హెయం శ్రీనివాస్, సినియర్ టీచర్స్ విషుప్రియ, ధనలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పూసల విశ్వనాథం ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు..



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** యువ నాయకుడు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెంమాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశములతో వనమా రాఘవేందర్రావు సూచనలతో పాల్వంచ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాండురంగాపురంలో గంగమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసిజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, గుండాల వెంకటనారాయణ,మన్నెం రాంబాబు, సూరారం మాజీ ఉపసర్పంచ్ జక్కుల వెంకటేశ్వర్లు, భీమనబోయిన గురవయ్య, జక్కుల శ్రీశైలం శీలం పవన్ గుగులోతు బద్రు ఎర్రగడ్డ భరత్, కొర్ర వెంకటేష్ సంతోష్, చిన్న బోయిన లోకేష్, గుండాల రమేష్, చాప రాములు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) –** మండలంలోని మోరంపల్లి బంజర్ మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు. సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, క్షుణ్ణంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బందినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తాండ్ర వినోద్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన భూక్యా రమేష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** ఖమ్మం పార్లమెంట్ స్థానానికి బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకల్లో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ పాల్గొన్నారు. ఖమ్మం నగరంలోని సరిగమ ఫంక్షన్ హాల్లో జరిగిన వినోద్ రావు జన్మదిన వేడుకల్లో భూక్యా రమేష్ పాల్గొని శాలువాతో సత్కరించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలొ యువ మోర్చా అధ్యక్షుడు గూగులోత్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, నాయకులు భూక్యా శ్రీను,గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి, కార్యదర్శి గూగులోత్ బాబులాల్, నవీన్, రవీందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు.తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు.

## ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు, గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ.నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు







**రోగులకు పాలు పండ్లు, రొట్టెలు పంచిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా..**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల నడుమ భారీ కేకును మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కట్ చేసి కేటీఆర్ కు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని మొద్దుల గూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త తంగేళ్ళ ముడి పాలయ్య విద్యుత్ షాకుకు గురి అయి మృతి చెందడంతో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నారై సెల్ విభాగ బాధ్యులైన తన్నీరు మహేష్ ( అశ్వరావుపేట) దేవులపల్లి ప్రవీణ్, ( నాయుడుపేట) వారు పంపించిన లక్ష రూపాయల చెక్కును ప్రమాదవశాత్తు మృతి చెందిన మరణించిన పోలయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, బి ఆర్ ఎస్, ఆర్యవైశ్య జిల్లా నాయకులు దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, బిఆర్ఎస్, పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే, మైనారిటీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ జిన్నా, నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, పట్టణ నాయకులు యార్లగడ్డ శ్రీను, మాజీ ఎంపిటిసి దేవరపల్లి అజయ్ కుమార్, మండల నాయకులు జలగం వాసు బాబు, గుమ్మడిదల విష్ణు, మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, మాజీ సర్పంచ్ ధారా నరసింహారావు, రెడ్డి మల్ల నాగయ్య, మాజీ ఎంపిటిసి కాసిన శ్రీను, రూప రాంబాబు, సోడెం గంగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష...

### -రూ 2,00,000/- జరిమానా.

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:

ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికను మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందుతుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు లక్షల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి గారు గురువారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2023 ఆగస్టు 15 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన కూసుమంచి మండలం, ధర్మతండా గ్రామానికి చెందిన నిందితుడు బానోతు రాములు (50సం,,) తన మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కూసుమంచి పోలీస్ స్టేషన్ లో పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఇర్షద్ వాదించారు.విచారణ అధికారులు.అప్పటి ఏసీపీ భాస్కరెడ్డి , ప్రస్తుత ఏసీపీ తిరుపతి రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి, కోర్టు కానిస్టేబుల్ గోపికృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హోంగార్డు చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాం

### - ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.

### - కాంగ్రెస్ ప్రభుత్వం లోనే జర్నలిస్టుల సంక్షేమం..

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యపడుతుందని శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. శుక్రవారం వైరా శబరి గార్డెన్ లో నిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ల్లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు.. గత ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను వినియోగించుకొని ఒడ దాటిన తర్వాత బోడ మల్లయ్య సామెతల వ్యవహరించిందన్నారు.. సమాచార శాఖ మంత్రి కూడా మన జిల్లా వాస్తవ్యులే కాబట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకుంటారన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ ఏడాదికి ఐదు లక్షల చొప్పున బ్యాంక్ డిపాజిట్ చేస్తున్నట్లుగా తెలిపారు.. తద్వారా వచ్చిన వడ్డీతో పిల్లల చదువులు ఇతరత్రా కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉందన్నారు.. ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయాల్లో కూడా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.. సుదీర్ఘకాలంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇస్తున్న చరిత్ర మాకే ఉందన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టులు మట్టా కుటుంబ సభ్యులన్నారు.. వాళ్ల సంక్షేమం విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు..

## అనారోగ్యంతో వివాహిత మృతి

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-



అనారోగ్యంతో వివాహిత మృతి చెందిన విషాద ఘటన మండలంలో చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన యోగ ఇన్స్ట్రక్టర్ కందుల శ్రీదేవి (34) గత కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడటంతో బంధువులు మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, రక్త కణాలు పడిపోవడమే కాకుండా ఊపిరితిత్తులు,లివర్ సమస్య తీవ్రమైయి అస్వస్థతతో గురువారం మరణించింది అన్నారు.మృతురాలికి భర్త,కూతురు ఉన్నారు.

## సహకార సంఘాల ద్వారా యూరియా సరఫరా లో పాస్ పుస్తకం ,ఆధార్ గుర్తింపు కార్డు జిరాక్స్ మినహాయింపు ఇవ్వాలి

-కౌలు రైతులకు యూరియా సరఫరా చేయాలి

-నెలకి ఒకసారి మాత్రమే యూరియా రైతు కు ఇవ్వడం సరికాదు

-పంట పొలాలు వదిలి ఎరువుల కోసం క్యూలో నిలబడే పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు వినతి



వైరాసూర్యమేజర్ న్యూస్::-

ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని, ఎరువులు సరఫరా లో సహకార సంస్థలు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకోవడం సరైనది కాదు అని, రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ ఎరువుల కోసం రైతులు మరియు వారి కుటుంబ సభ్యులు క్యూలైన్లలో నిలబడి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అని అన్నారు, వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో ముమ్మరంగా వరి నాట్లు సాగు అవుతున్న నేపథ్యంలో ఎరువులు సరఫరా లో కోత లేకుండా చూడాలని కోరారు, ప్రభుత్వం సహకార సంఘాలు, సొసైటి లకు యూరియా సరఫరా చేసి ఒక రైతుకు నెలలో ఒకసారి మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుంది అని, ప్రైవేటు ఎరువులు దుకాణాలకు యూరియా తోపాటు ఇతర ఎరువులు తీసుకుని రైతులకు విక్రయం చేస్తేనే సరఫరా చేయడం వల్ల ప్రభుత్వ సరఫరా కేంద్రాల్లో రైతులు ఒత్తిడి ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని అన్నారు, ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,మహిళ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత , కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ,కురుకుంట్ల శ్రీనివాసరావు,మాడపాటి మల్లికార్జున్, శీలం నారాయణరెడ్డి,అమరనేని కృష్ణ, ఎస్ కె పాషా,మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిదావర్ల పోస్టింగ్ రద్దు... మరో నియామకం

### -గిరిదావర్లు లేక ప్రజల ఇబ్బందులు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయం నుండి ఇద్దరు గిరదావర్ లు వారం క్రితం బదిలీ అయ్యారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి మండలంలోని కుప్పెనకుంట్ల కార్యక్రమంలో కొందరి ఫిర్యాదుతో ఇద్దరూ బదిలీ అయ్యారు. వెంటనే నరసింహారావు సింగరేణి, శ్రీనివాస్ ఏన్కూరు నుండి పెనుబల్లికి బదిలీ అయినట్లు ఆదేశాలు వచ్చాయి. కానీ వారు పెనుబల్లి మండలంలో విధులకు హాజరు కాలేదు. గిరదావర్ లు లేక దరఖాస్తు దారులు ఇబ్బంది పడుతున్నారు. మళ్ళీ వాళ్ళ బదిలీ ఆదేశాలు రద్దు అయి బి. సక్రు కామేపల్లి, టి. పూర్ణచంద్రరావు ఆర్ డి ఓ కార్యాలయం కల్లూరు నుండి పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయం కి బదిలీ అయినట్లు అదేశాలు అందాయని తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి తెలిపారు. అయినా ఇంతవరకు విధుల్లో గురువారం వరకు జాయిన్ కాలేదు. బదిలీ అవటం, రద్దు కావటం కొత్తవారికి పోస్టింగ్ రావటం వెనక ఆంతర్యం ఏమిటోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలకు నిత్యం రెవిన్యూ కార్యాలయం లో ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు, కుటుంబ ధ్రువీకరణ పత్రాలు వంటి వివిధ పనులతో ధరకాస్తు దారులు వస్తూవుంటారు ప్రతి దరఖాస్తు దారుడికి గిరదావర్ తో పని ఉంటుంది. దరఖాస్తు ని పరిశీలించవలసి ఉంటుంది. జిల్లా అధికారులు తగు ఆదేశాలు ఇచ్చి గిరదావర్ లు విధుల్లో చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యునిలుగా రమేష్ రాంబాబు ఎన్నిక ...

### -పలువురు ప్రశంసలు....

చింతకాని సూర్య మేజర్ న్యూస్:



తెలంగాణ జర్నలిస్టు సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ సభ్యునిగా చింతకాని మండలం వార్త సీనియర్ పాత్రికేయులు గార్లపాటి రమేష్ నవభూమి రిపోర్టర్ లింగం రాంబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైరా శబరి గార్డెన్ లో గురువారం జరిగిన ఖమ్మం జిల్లా యూనియన్ నాలుగో మహాసభలో ఈ మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.... సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా పనిచేస్తూ వృత్తితో పాటు యూనియన్ కార్యకలాపాల్లో కీలక భూమిక పోషిస్తున్న వీరికి జిల్లా కమిటీలో స్థానం కల్పించడం పట్ల పలువురు జర్నలిస్టులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరాహత్ అలీ ,రాం నారాయణ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు ,మైస పాపారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు నాపై ఎంతో నమ్మకంతో జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు నా వంతుగా శక్తి వంచన లేకుండా జర్నలిస్టు సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు

## కుటుంబ సభ్యుల చెంతకు చేరిన మతిస్థిమితం లేని యువకుడు

-వైరా ఎస్సై రామారావుకు కృతజ్ఞతలు తెలిపిన యువకుడు తల్లిదండ్రులు

వైరా టౌన్(సూర్య న్యూస్):-



గత 15 రోజుల క్రితం వైరా పట్నంలో మతిస్థిమితం లేకుండా రోడ్ల వెంబడి తిరుగుతున్న వ్యక్తిని,ఓ మహిళను గుర్తించిన వైరా ఎస్సై రామారావు తన సిబ్బందితో వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి ఖమ్మం అన్నం పౌండేషన్ కు తరలించారు.సామాజిక మాధ్యమాల ద్వారా వివరాలు తెలుసుకున్న యువకుడి తల్లిదండ్రులు ఖమ్మం అన్నం పౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావును కలిసి వివరాలు తెలియజేశారు. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులుతో కలిసి తమ కుమారుడు తో పాటు వైరా పోలీస్ స్టేషన్కు వచ్చి ఎస్సై రామారావు కు,పోలీస్ సిబ్బందికి, ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాసరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుమారుడు తల్లిదండ్రులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి తమ కుమారుడు ఇంటి నుండి వెళ్లిపోయాడని,ఎక్కడ వెతికినా దొరకలేదని,సోషల్ మీడియాలో ద్వారా విషయం తెలుసుకొని కొడుకు దగ్గరకు చేరడం జరిగిందని అన్నారు. తమ కొడుకును తమ చెంతకు చేర్చినందుకు పోలీసులకు రుణపడి ఉంటామని వారు ఆనందాన్ని పంచుకున్నారు.

# తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థిని నిరసన

**– పునః పరిశీలించి సర్టిఫికెట్ జారీ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

సర్టిఫికెట్ ఇవ్వడం లేదంటూ తహసీల్దార్ కార్యాలయం ముందు విద్యార్ధిని ధర్నా చేసి నిరసన చేపట్టింది. పెనుబల్లి మండలం వీఎం బంజరు గ్రామం సోమ్లా నాయక్ తండాకు చెందిన బానోత్ నందిని అనే విద్యార్థిని ఈ నెల 26 న హైదరాబాద్ లో అగ్రికల్చర్ బియస్ సి కౌన్సిలింగ్ ఉండటంతో 14న అగ్రికల్చర్ హెూల్డింగ్ సర్టిఫికెట్ కోసం అప్లికేషన్ పెట్టుకుంది. బదిలీ అయిన మండల ఆర్ఐ1 ఎంక్వయిరీ చేసి పెనుబల్లి రెవిన్యూ లో విద్యార్థిని తాత మీటు పేరు మీద రెండు ఎకరాల భూమి ఉన్నదని రిపోర్ట్ రాసి తహసీల్దార్ కి పంపారు. పది రోజులు గడుస్తున్న సర్టిఫికెట్ జారీ చేయకపోవడంతో గురువారం విద్యార్థిని తహసీల్దార్ ను కలవగా ఆర్ఐ రిపోర్ట్ కరెక్ట్ గా లేదని సర్టిఫికెట్ ని నిరకరించారు. శనివారం కౌన్సిలింగ్ ఉందని చెప్పిన తహసీల్దార్ పట్టించుకోక పోవడంతో కార్యాలయం ముందు ధర్నాకు కూర్చుంది.



ఈ విషయంపై తాసిల్దార్ని వివరణ కోరగా సదరు విద్యార్థిని నిరసన తెలపడంతో విషయం తన దృష్టికి వచ్చిందని గత ఆర్ ఐ ఇచ్చిన రిపోర్టు సరిలేనందున విద్యార్థిని భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని వివరాలు పునః పరిశీలించిన అనంతరం సర్టిఫికెట్ జారీ చేసినట్లు తాసిల్దార్ సూర్యనారాయణమూర్తి తెలిపారు. గత గిరిధావర్లు బదిలీ అయినప్పటి నుండి వారి స్థానంలో గిరిదావర్లు లేకపోవడంతో సర్టిఫికెట్ల జారీ ఇబ్బందిగా మారింది.

# ఘనంగా తాండ్ర వినోదరావు జన్మదిన వేడుకలు

**– అభిమానులు కార్యకర్తల మధ్య కేక్ కటింగ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



బిజెపి ఖమ్మం పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద రావు జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మం లోని ఓ ఫంక్షన్ హాల్ లో కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వినోద్ రావు ప్రజాసేవలో ఉంటూ ఆయురారోగ్యాలతో ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని, జిల్లా ప్రజలతో మరింత సత్సంబంధాలుకొనసాగించాలని కోరారు. వినోద్ రావు మాట్లాడుతూ తనపై ప్రేమాభిమానాలతో ఎంపీగా పోటీ చేసినప్పుడు జిల్లా ప్రజలు చూపించిన ఆదరాభిమానాలు మరచిపోలేనని ఇలా అభిమానులు కార్యకర్తల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజా సమస్యల విషయంలో పార్టీ అండతో జిల్లా సమస్యలపై ఎప్పటికీ మీతోనే ఉద్యమిస్తానన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భూపాలపల్లి జిల్లా బిజెపి ఇన్చార్జి గల్లా సత్యనారాయణ లు మాట్లాడుతూ వినోద్ రావు అనతి కాలంలో జిల్లాలో ప్రతి నాయకుడికి నోట్లో నాలుకలా మెదిలిపోయేలా ప్రతి నాయకుడి ఇంట్లో మనిషిలా అందరికీ అందుబాటులో ఉంటూ బిజెపిని జిల్లాలో మరింత అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్న వ్యక్తి ఇలా అందరి మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గెంటెల విద్యాసాగర్, విజయ రెడ్డి, టూ టౌన్ అధ్యక్షులు వెంకట నారాయణ యాదవ్, చావా కిరణ్,శ్యామ్ రాథోడ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు నగరంలో రోటరీ నగర్ నుండి గట్టయ్య సెంటర్లోని ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించే రహదారుల వెంట టపాసులు పేలుస్తూ సంబరాలతో గడిపారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**– కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా సత్తుపల్లిలోని స్థానిక రింగ్ సెంటర్లో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ఘనంగా నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, అద్దంకి అనిల్, చాంద్ పాషా, పర్వతనేని వేణు, అమరవరపు కృష్ణారావు, మేకల



నరసింహారావు, నడ్డి ఆనందరావు, మాధురి మధు, నరుకుల శ్రీను, మరికంటి శ్రీను, గాదె సురేష్, పురుషోత్తం, వేదుల నాగు, భవాని, చింతల సత్యనారాయణ, అయూబ్ పాషా, అజార్, పుచ్చ వెంకటేశ్వం రావు, క్లబ్ వెంకటేశ్వరరావు, చంటి, రఘు, మిద్దె శీను, రామిశెట్టి కృష్ణ, పంతంగి సాంబ, షేక్ బాబు, జొన్నలగడ్డ విజయ్, కృష్ణ, తదితరులున్నారు.

# ఖమ్మం పెద్దతండ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

**–యువతకు మార్గనిర్దేశకులు కేటీఆర్**

**– కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఐటీ లో తెలంగాణను బ్రాండ్ అంబాసిడర్గా చేసి, యువత కు మార్గదర్శకంగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఖమ్మం రూరల్ ఏదులపురం మున్సిపాలిటీ పెద్దతండాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పెద్ద తండా సెంటర్లో కేటీఆర్ జన్మదిన వేడుకలు పట్టణాఅధ్యక్షుడు బానోత్ మోహన్,మాజీ ఎంపీటీసీ బానోత్ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం బిఆర్ఎస్ బానోత్ కృష్ణ నాయక్ , బానోత్ వీరన్న , బానోత్ మోహన్ , పేరం వెనకటేశ్వర్లు , అక్కినేపల్లి వెంకన్న , ముత్యం కృష్ణారావు ,మట్టా వెంకటేశ్వర్లు , మొర్రిమెకాల నాగేశ్వరావు ,నాశబోయిన కనకయ్య ,గుడిబోయిన దర్గయ్య , వెంపటి ఉపేందర్ , తేజవత్ బాలు నాయక్ ,బండి సతీష్ , జానకిరాములు , గణపరపు శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్ , దమళ్ళ రవి , శంకరరాజు , నరపాటి రమేష్ , శీలం రవి ,వీరబాబు,సురేష్,కోకిల రామారావు , ఏపూరి తరుణ్, అఖిటివరుణ్, కొట్టె రాజేష్, గొర్రె నవీన్, మేకల ఉదయ్ కుమార్ తదితరులు ముక్యులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలి.. ఎంపీడీవో

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జూలై 24) ఎడతెరిపిలేని వర్షాలతో సింగరేణి మండలంలో వాగులు,చెరువులు, కుంటలు పొంగుతున్నాయి.వాగులు పొంగి రహదారులపై ప్రవహించే మార్గాలను నిరంతరం పర్యవేక్షించాలని ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు.గురువారం పేరుపల్లి నాగరాజుకట్టు ,బుగ్గవాగులను ఎంపీడీవో పరిశీలించారు.బుగ్గవాగు పక్కనే ఉన్న పేరుపల్లి డబల్ ఇండ్లకాలనీ వాసులతో ఆయన మాట్లాడారు.ఎలాంటి భయాందోళనకు గురికావద్దనే బుగ్గవాగు ఉదృతంగా ప్రవహిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.వర్షాల ప్రభావాన్ని బట్టి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందనితెలిపారు. తొడితలగూడెం పెద్దచెరువు అలుగు పొంగి ప్రవహిస్తుండటంతో దానిపై నుండి రాక పోకలకు అధికారులు అంక్షలు పెట్టారు.

# విధులు బహిష్కరించిన జీపీ కంప్యూటర్ ఆపరేటర్లు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 24) గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల కు వేతనతగ్గింపును నిరసిస్తూ, పెండిరగ్ వేతనాలు ఇవ్వాలని, హెచ్ఆర్ పాల సీని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ 24, 25 తేదిలలో రెండు రోజుల విధుల బహిష్కరణకు పిలుపునిచ్చారు. దానిలో భాగం గురువారం కంప్యూటర్ ఆపరేటర్లు విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీడీవోకు కంప్యూటర్ ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు. 10ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, వేతనాలు జనవరి 2025 నుండి రూ. 22750 ఇస్తుండగా దానిని రూ. 19500కు తగ్గించి వేతనాలను బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నారని వినతిలో ఆవేదనవ్యక్తం చేశారు. ఏప్రిల్ మాసం నుండి వేతనాలు ఇవ్వటం లేదని దీంతో తమ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లుకు హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిలో కోరారు. 25వ తేది కూడా విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీహెచ్.ప్రశాంత్, జీ.సురేందర్, కృష్ణ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాదె చెన్నారావు పుట్టినరోజు వేడుకలు .

**–శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మట్ట దంపతులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఎమ్యేలీ దంపతులు గాదె చెన్నారావు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి యజేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ మరియు సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల రహదారులను పూర్తి స్థాయిలో నిర్మాణం...

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-గ్రామాల లింక్ రోడ్లన్ని పూర్తి చేస్తాం**
**-ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు రహదారుల నిర్మాణ పనుల శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణాలన్ని పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గోళ్లపాడు నుండి రామన్నపేట వరకు 352 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, పల్లెగూడెం - మంగళగూడెం ఆర్&బి రోడ్డు నుండి ఊటవాగు తండా వరకు 75 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పునఃనిర్మాణం పనులకు, మంగళ గూడెం నుండి సర్వే నెం. 272 వరకు 165 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణం, కొత్తూరు నుండి లకావత్ తండా వరకు 220 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో



బురద లేని అంతర్గత రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా కొనసాగిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేశామన్నారు. ఒక్కొక్క విడతలుగా ఇంక మూడు విడుతలుగా ప్రతి సంవత్సరం



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవ్వరు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎన్నో కార్యక్రమాలు అమలుచేసి, అర్హులకు అందజేస్తున్నామని, ఇంకనూ చేయాల్సివుందని, ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, డిఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని..

**-విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా**
**-విద్యార్థిని విద్యార్థులకు (పిల్లలకు)లైబ్రరీలో పుస్తక పఠనం అలవాటు చేయించాలి.**
**-మండల పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం 95 కంటే ఎక్కువ ఉండేలా చూడాలి**
**-(కారేపల్లి)మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యోగితా రాణా**
**-సింగరేణి(కారేపల్లి)మోడల్ స్కూల్స్ లో చదివే పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి ..విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 24)విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ.నవీన్ నికోలస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజలతో కలిసి గురువారం సింగరేణి మండలం,కారేపల్లి మోడల్ స్కూల్,హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ.. మోడల్ స్కూల్స్ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. పిల్లలను ఇంటారాక్ట్ చేస్తూ వారి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు చేతులు కడగటం వంటి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ స్కూల్ పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. పీఎం శ్రీ మోడల్ స్కూల్స్ క్రింద రాష్ట్రంలో 116 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.పీఎం శ్రీ పథకం క్రింద లైబ్రరీ గ్రాంట్స్ తో ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు,అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని,పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు చిన్న పిల్లల నీతి కథల పుస్తకాలు, చందమామ,బాల మిత్ర వంటి మ్యాగజైన్ లు అందుబాటులో పెట్టాలని,పిల్లలకు రీడింగ్ హ్యాబిట్ పెంచాలని అన్నారు.గ్రంథాలయంలో స్టూడెంట్ రికార్డు పక్కాగా మెయింటైన్ చేయాలని,లైబ్రరీ నుంచి పుస్తకాలు తీసుకొని చదివి రిటర్న్ చేసే పద్ధతి పిల్లలకు అలవాటు చేయాలని అన్నారు.పాఠశాల సమయంతో పాటు,సాయంత్రం హాస్టల్ పిల్లలకు లైబ్రరీ ఓపెన్ చేసి ఉంచాలని,మోడల్ స్కూల్స్ లో స్పోర్ట్స్ ఇన్ ఫ్రా పెంచాలని,15 రోజులలో పూర్తి స్థాయిలో మెష్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాల రికార్డులను పకడ్బందీగా మెయింటెన్ చేయాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం 95 కంటే ఎక్కువ ఉండేలా చూడాలని,ప్రతి ల్యాబ్ బయట ఇంచార్జి, టైమింగ్ వివరాలతో బోర్డు ఏర్పాటు చేయాలని



అన్నారు. మోడల్ స్కూల్స్ కంప్యూటర్ ల్యాబ్ లోనీ పిల్లలతో విద్యా శాఖ కార్యదర్శి ఇంటరాక్ట్ అయ్యారు.తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధతో వినాలని,పాఠశాలలో స్నేహితులతో సరదాగా గడపాలని తెలిపారు. పిల్లలతో ఉపాధ్యాయులు మంచి బాండింగ్ ఏర్పాటు చేసుకోవాలని విద్యా శాఖ కార్యదర్శి సూచించారు.స్టాఫ్ స్టోర్ రూమ్ లో ఉన్న ఫర్నిచర్ ను ఉపయోగంలోకి తీసుకొని రావాలని,హాస్టల్ ను పరిశీలిస్తూ,గదులకు మెస్ జాలీలు ఏర్పాటు చేయాలని, హాస్టల్ ఫ్లోరింగ్ సరి చేయాలని,పిల్లలకు సౌకర్యవం తంగా ఉండే విధంగా ఏర్పాట్లు ఉండాలని, హాస్టల్ ఆవరణలో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు.ల

ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి.సత్యనారాయణ రెడ్డి,జెడిఎస్ మదన్ మోహన్,సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మకెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్.హరీష్,మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ.బిడిఆర్ఎస్ మంజరి,సిఎస్ఎఫ్.అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్,పి - జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పారిక్,స్టేట్ జిసిడిఓశిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా ,జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓ జయరాజ్,తహసీల్దార్ రమేష్,ఎంపీడీఓ. రవీందర్ ప్రసాద్ ప్రిన్సిపాల్ ప్రేమ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ లో వార్డుల అధ్యక్షుల ఎన్నిక

**-పలు వార్డులకు పార్టీ అధ్యక్షుల నియమాకం,-మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భైరు హరినాథ్‌బాబు, తమ్మినేని నవీన్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



రాబోవు ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికకాబడ్డ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భైరు హరినాథ్?బాబు అన్నారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 14, 15, 16, 17 డివిజన్?లకు పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో కూడిన కమిటీలను ఎన్నుకున్నారు. 14వ డివిజన్? అధ్యక్షునిగా ఇనుప రాంబాబు, కార్యదర్శిగా చావా సతీష్, 15వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా బొడపట్ల రమేష్, కర్లపుడి ఉదయ్, 16వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులుగా నూకల యలమంద, నల్లపునేని ఉపేందర్?, 17వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏటూకూరి సుధాకర్?, అంబటి సుబ్బారావు, సప్పిడి ప్రభాకర్, అయితగాని అంజయ్యలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్? నాయకులు తమ్మినేని నవీన్,కందుకూరి వెంకటనారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, గొద్దుగొర్ల గురునారాయణ, వినోద్ తదితరులు ఉన్నారు.

# దండి సురేష్కు ఏఐటియుసి వర్కర్ల అభినందన

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**



: సిపిఐ జిల్లా నూతన కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ను ఏదులాపురం మున్సిపాలిటీ వర్కర్లు గురువారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాలువతో సత్కరించి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా గ్రామపంచాయతీ అధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి , ఏదులాపురం మున్సిపలిటి ఏఐటియుసి నాయకులు నీలం నాగరాజు, బానోతు హుసేన్, రాంబాబు, నాగేశ్వరరావు, మున్నా, నారాయణరెడ్డి, బుద్ధి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-ఉద్యమ ప్రస్థానంలోనే కాదు తెలంగాణ ఉజ్వల ప్రగతిలోనూ చెరగని సంతకం కేటీఆర్**

**-జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్**







**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్రసమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫౌండర్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని ఐత ఫంక్షన్ హాల్లో గురువారం ఉదయం బీఆర్ఎస్ శ్రేణుల నడుమ ఘన ంగా నిర్వహించారు. ఈ మేరకు తొలుతగా ప్రభుత్వాసుపత్రిలో రోగు లకు పండ్లు, పాలు, బ్రెడ్డును పంపిణీ చేసి ఆసుపత్రి ఆవరణలో మొక్క లను నాటారు. అనంతరం పట్టణంలోని పాతబస్టాండ్ ఐత ఫంక్షన్ హాల ్లో తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా బీఆ ర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి దిండిగల కేక్ కటింగ్ చేసి కేటీఆర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసారు. ఈసారి రానుంది కేసీఆర్ ప్రభుత్వమేనని భగవంతుడు ఆశీస్సులతో కేటీఆర్ నూరేళ్ళు చల్లగా ఉండాలని, రాజకీ యంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యమనాయకులు దిండిగల రాజేందర్, సిలివేరు సత్య నారాయణలు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తె లంగాణ రాష్ట్ర అభివృద్ధి ఆశయంగా ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో కదంతొ క్కుతున్న కార్యదక్షుడు కేటీఆర్ కు నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలపక్షాన హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ గడ్డపైనే కాదు విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈవేగుచుక్క మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నామని ఆకాంక్షించారు. ఆగమైపోతుంది అనుకున్న హైద రాబాదును ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరుగని శ్రామి కుడు, ఉద్యమ ప్రస్థానంలోనే కాదు తెలంగాణ ఉజ్వల ప్రగతిలోనూ చెరగని సంతకం కేటీఆర్ అని వారు కొనియాడారు. ఐటీమంత్రిగా కేటీ ఆర్ సేవలు ఎనలేనివని వారి హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అబి, వృద్ధిలో ముందంజలో పయణించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ నాయకులు సిలువేరి సత్యనారాయణ, దేవీలాల్ నాయక్, ఎర్రబెల్లి కృష్ణయ్య, టీబీజీకేఎస్ సెంట్రల్ నేత రంగనాథ్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, 11వ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీను, పట్టణకమిటీ పరుచూరి వెంకటేశ్వరరావు, లాల్సింగ్, ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, యువజన నేత గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, చాంద్ పాషా, సర్దార్, వంగ సునీల్, కడగంచి వీరస్వామి, మాజీ కౌన్సిలర్లు కడగంచి పద్మ, కటకం పద్మావతి, నాయకులు బావుసింగ్, సత్యనారాయణ, పట్టణ మహిళాకమిటీ నెమలి ధనలక్ష్మి, భాగ్య, కొక్కు సరిత, భవాని, యువజన నాయకులు మునిగంటి శివ, లలిత్ పాసి, నెమలి నిఖిల్, దేరంగుల పోషం, పాలడుగు రాజశేఖర్, ఈదుల ముత్తయ్య, ఎస్కే ఇమ్రాన్, కొండ్రు రవికాంత్, బబ్లు, మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, యలమద్ది రవి, కోషన్స్ సభ్యులు ఎస్కే ఘాజి, పొడుగు సుగుణ, ఒడ్డుగూడెం సురేష్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ప్రగతిభవన్లో జరిగిన వేడుకలకు ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హరిప్రియ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు**

**-అత్యవసర సమయాల్లో డయల్ 100**

**-..పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో( పజలు నిరంతరం అప్రమత్తంగా ఉండా లని,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు. వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఉరుములతో కూడిన వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండకుండా...తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించామని అన్నారు.

# బొగ్గు పరిశ్రమల పరిరక్షణ కోసం బిఎంఎస్ ఉద్యమం

**-బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**



దేశంలోని వివిధ రాష్ట్రాల్లో గల బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం, బొగ్గు గనులను ప్రమాదరహిత గనులుగా రూపొందించాలని బొగ్గు పరిశ్రమను కాపాడాలని డిమాండ్లతో జూలై 24 నుండి దేశవ్యాప్తంగా భారతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు చేస్తున్నట్లు బిఎంఎస్ జాతీయ బొగ్గు గనుల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి వెల్లడించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ సంస్థల బకాయిలు చెల్లించడం లేదని దాదాపు 39600 కోట్లు చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. కార్మికుల హక్కుల కోసం సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బొగ్గు పరిశ్రమల్లో రెగ్యులర్ కార్మికుల సంఖ్య రోజురోజుకు తగ్గుతుందని కాంటాక్ట్ కార్మికుల సంఖ్య పెరుగుతుందని ఆయన వివరించారు. సింగరేణి కోల్ ఇండియా తదితర బొగ్గు ఉత్పాదక సంస్థల్లో భద్రతా చర్యలు రోజురోజుకు తగ్గుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థను పూర్తిస్థాయిలో క్రమబద్ధీ కరించాలని ఉద్యోగ విరమణ చేసిన కార్మికులు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక పది నిమిషాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల సభ్యత్వ వెరిఫికేషన్ చెక్ అప్ సిస్టం ద్వారా చేపట్టాలని కోరారు. సింగరేణికి విద్యుత్ సంస్థలు తెలంగాణలో 39,600 కోట్లు బకాయిలు ఉన్నా యని వాటిని చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు పథకం తో పాటు ఇన్కమ్ టాక్స్ రియాంబర్స్మెంట్ను వర్తింపజే యాలని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా కార్మిక సమస్యల పరిష్కారానికి నాలుగు దశలుగా బిఎ ంఎస్ నాయకత్వంలో ఉద్యమాలు చేపడుతున్నట్లు కొత్త కాపు లక్ష్మారెడ్డి వెల్లడించారు. జూలై 24 నుండి సెప్టెంబర్ 15 వరకు కోల్ ఇండియా సింగరేణి నైవేలి గ్నైట్ తదితర బొగ్గు ఉత్పాదక సంస్థల్లో ఆందోళనలు సభలు సమావేశాలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు యాజమాన్యాలు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా....కమిటీలో "సూర్య" కుటుంబం

**-జిల్లా సహాయ కార్యదర్శిగా పసుపులేటి సత్యనారాయణ**

**-జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఐ.వి.చలపతి గౌడ్**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**



జిల్లా కార్యవర్గ సభ్యుడు ఐ వి చలపతి గౌడ్

టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు) జిల్లా నాలుగవ మహాసభ గురువారం వైరాలోని అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన ఉన్న శబరి గార్డెన్ లో ఘనంగా జరిగింది.యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ముఖ్య అతి థులుగా పాల్గొన్న ఈ సభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో జిల్లా నేటి దినపత్రిక సూర్య కుటుంబం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికై తమ సత్తా చాటారు.ఈ కమిటీలో ప్రజాపక్షం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరరావు నూతన అధ్యక్షుడి గా,కార్యదర్శిగా మైసా పాపా రావుతో పాటు 30 మంది సభ్యులతో ఎన్నుకున్న నూతన కమిటీలో "నేటి దిన పత్రిక సూర్య" ఖమ్మం జిల్లా బ్యూరో పసు పులేటి సత్యనా రాయణ సహయ కార్యదర్శి గా,తల్లాడ మం డలం "నేటి దినపత్రిక సూర్య" రిపోర్టర్ ఐ వి చలపతి గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యా రు. నూతనంగా ఎన్నికైన యూని యన్ సభ్యులకు రాష్ట్ర మంత్రులైన తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు సత్తుపల్లి నియో జకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమ యిదయానంద్, వైరా ఎమ్మె ల్యే రాందాస్ నాయక్, యూనియన్ రాష్ట్ర నాయకులు విరాహత్ హాలీ, రామ్ నారాయణ అభినందనలు తెలిపారు.



టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి సత్యనారాయణ ఖమ్మం జిల్లా సూర్య బ్యూరో చీఫ్

# వీధి కుక్కల భారి నుండి రక్షించండి ప్రభో




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలో రోజురోజుకు వీధి కుక్కల బెడద ఎక్కువై పోయింది. ప్రజలు ఇంటి నుండి రోడ్డుమీదికి వెళ్లాలి అంటేనే పిల్లలకైనా, పెద్దలకైనా వెన్నులో నుండి వణుకు పుడుతుంది.ఏ కుక్క ఎప్పుడు వచ్చి కరుస్తుందో అనే భయ ఆందోళనలో ఉన్న ప్రజలు వీధి కుక్కల బెడద నుండి మమ్ముల రక్షించండి ప్రభో అని మొరపెట్టుకుంటున్నారు. గత వారం రోజులుగా వేరు వేరు ప్రాంతాలలో కొందరు కుక్క కాటుకు గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఐదు రోజుల క్రితం ఒక్కరోజే మూడు వేరు వేరు ప్రాంతాల్లో ముగ్గురు వ్యక్తులపై కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలు పాలైన వారిని వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం స్థానిక ఏఎంసీ కాలనీలో ఇద్దరు మహిళల వెంటబడిన కుక్కల భారీ నుండి తప్పించుకుని ఊపిరి పీల్చుకున్నారు.ఇది ఇలాగ ఉండగా గురువారం అశోక్ నగర్ కాలనీకి చెందిన వెంకటరావు అనే ఓ పెద్దాయన 75 సంవత్సరాల వృద్ధుడిని కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. కుక్కలు విచ్చలవిడిగా ప్రతివీధిలో తిరుగుతుండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటేనే వనికి పోయే పరిస్థితి ఏర్పడింది.పట్టణంలో కుక్కల బెడద నుండి కాపాడాలంటు భద్రాచలం గ్రామ పంచాయతీ ఈవోకి ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ప్రజలంటున్నారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ ఈవో వీధి కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# స్మశాన వాటికకు ఫ్రీజర్ బాక్స్ వితరణ




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - పాల్వంచలోని కేటీపీఎస్ స్వర్గధామం స్మశాన వాటికకు స్థానిక బాపూజీ నగర్ కు చెందిన చంద్ర చతుర్వేది , దుర్గాభవాని గురువారం ఫ్రీజర్ బాక్స్ ను వితరణగా అందజేశారు.కేటీపీఎస్ లో ఏడీఈ గా పని చేస్తూ గత ఏడాది మృతి చెందిన వారి తండ్రి చంద్ర ప్రేమ సాగర్ రావు జ్ఞాపకార్థం సుమారు రూ 60వేలు విలువచేసే ఫ్రీజర్ బాక్స్ ను అధ్యక్ష,కార్యదర్శులు ఎస్ కోటేశ్వరరావు,బీ వెంకటేశ్వరరా వు లకు అందజేశారు. వీరు గతం లో స్మశాన వాటిక ప్రాంగణంలో 90 వేల వ్యయంతో షెడ్ నిర్మా ణం చేపట్టినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి ఆరే శ్రీనివాస్ రావు, కార్యాలయ ఇన్చార్జ్ ఎస్ శివప్రసాద్, ఎస్ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కేటీఆర్ సేవలను కీర్తించిన వైరా నియోజకవర్గ నాయకులు గిరిబాబు**

**తెలంగాణ ఐటి రంగానికి కేటీఆర్ వన్నె తెచ్చారని కితాబు**

**బిఆర్ఎస్ అధికార సమయంలో అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం**



జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్) – బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)పుట్టినరోజు వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ జూలూరుపాడు మండల నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కత్తిరించారు.పార్టీ కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చారు.అనంతరం గిరిబాబు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేటీఆర్ విదేశాల్లో ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసారని,కేసీఆర్ తెలంగాణా తొలి ముఖ్యమంత్రిగా మంత్రి వర్గంలో కేటీఆర్ ఐటీ,పంచాయతీ శాఖా మంత్రిగా పనిచేసారని తెలిపారు.తెలంగాణలో ఐటీ రంగ అభివృద్ధికి కేటీఆర్ విశ్రమించకుండా కృషి చేసారని పేర్కొన్నారు.ఐటీ రంగానికి కేటీఆర్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తూ వేలాది యువతకు ఆ రంగంలో అవకాశాలు కల్పించారని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతను నిర్వహిస్తూ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ సంస్థాగతంగా బిఆర్ఎస్ ను బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలందరి ఆశీస్సులతో కేటీఆర్ రాజకీయ ఉన్నత పదవులు పొంది... ప్రజాసేవలో నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలు,ఐ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని లకావత్ గిరిబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు చావా వెంకట రామారావు,సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి,లకావత్ హేమ్లా,రెడ్డిబోయిన రాము,మాజీ ఎంపీటీసీ ఓడ వెంకటేశ్వర్లు, మండల నాయకులు భూక్యా దేవిలాల్ నాయక్,తాళ్లూరి రామారావు,పోతురాజు రామారావు,ఇల్లంగి తిరుపతి,యువజన నాయకులు పొట్ల జగన్, భూక్యా మహేష్,గుమ్మడి మహేష్, ప్రతాప్ తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల కార్యశాల విజయవంతం




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) చుంచుపల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికల కార్యాచరణపై విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల బీజేపీ చుంచుపల్లి అధ్యక్షుడు బలగం శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో జరగబోయే ఎంపీటీసీ (12 స్థానాలు), జడ్పీటీసీ (1 స్థానము) కోసం పార్టీ అభ్యర్థులను ఏకగ్రీవంగా గెలిపించేందుకు అన్ని విభాగాల నాయకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, మాజీ మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బదే రమేష్, జనరల్ సెక్రటరీలు రతన్ లాల్ , బుర్ర సతీష్, మాజీ మండల అధ్యక్షురాలు స్వప్న, సీనియర్ నాయకులు సొప్పరి క్రాంతి, పేరబోయిన నరసింహారావు, తుంపురు శివ, కోళ్ల హరీష్, భూపతి రమేష్, మంగీలాల్, తాతపూడి అనిల్, అఖిల్, మహేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు. విజయానికి తమ అంకితభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి, రాబోయే ఎన్నికలపై స్పష్టమైన కార్యక్రమ రూపొందించారు.

# ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు




**తెలంగాణ స్కూల్ విద్యార్థులకు అభ్యసన సామాగ్రి పంపిణీ**

**రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన కాపు సీతాలక్ష్మి**

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పాత కొత్తగూడెం తెలంగాణ స్కూల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసి మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని తల్లిదండ్రులకు విద్య నేర్పే గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బాగా చదువుకుని తెలంగాణ స్కూల్ నుంచి ఐఏఎస్, ఐపీఎస్,ఐఆర్ఎస్ లాంటి గొప్ప స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పలు అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్, తోగరు రాజశేఖర్, ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, మొయినుద్దీన్, రాసపల్లి శ్రీను, సిద్దు, అశోక్, పూర్ణచందర్, వెన్నెల, మధు, హ్యాపీ, నవనీత్, షణ్ముఖ, అమన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# రావు జోగేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ కోపరేటివ్ చైర్మన్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రావు జోగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆయన నివాసం వద్ద గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి కేటీఆర్కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ, మాజీ వైస్ ఎంపీపీ దార మల్లికార్జునరావు, ఉద్యమ నాయకుడు గారు జు బాలో ం ం ం న ఏసుబాబు, గుమ్మడిదల విష్ణు,యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.



# కిన్నెరసాని నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– కిన్నెరసాని నది పరివాహక ప్రాంత గ్రామాలను పాల్వంచ సిఐ. సతీష్, ఎస్ఐ సురేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు కిన్నెరసాని డ్యాంకు చేరుతున్నందున కిన్నెరసాని డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నది కాబట్టి కిన్నెరసాని నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని అదేవిధంగా కిన్నెరసాని గేట్లు ఎత్తితే వచ్చే వరద నీరుకు కొట్టుకుపోయే అవకాశం ఉన్నందున ఎవరూ కూడా కిన్నెరసాని నది దాటి అవతల వైపు వెళ్లకూడదని సంఘం, దంతెలబోరు, గంగదేవి గొప్ప గ్రామ ప్రజలకు సూచించారు.

# సొప్పరి క్రాంతి ఆధ్వర్యంలో తాండ్ర వినోద రావు జన్మదిన వేడుకలు



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- ఖమ్మం పార్లమెంట్ బిజెపి పార్టీ కాంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు జన్మదిన వేడుకలు బిజెపి సీనియర్ నాయకులు సొప్పరి క్రాంతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని గౌతమ్ పూర్ గ్రామంలో తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బందికి, ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొప్పరి క్రాంతి మాట్లాడుతూ వినోద్ రావు పేదల పెన్నిధి అని, ఎంతోమంది పేదలకు అండగా నిలిచారని, అదేవిధంగా ఖమ్మం వరదల సమయంలో బాధితులకు అండగా ఉండి వారికి ఎంతో సాయం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి రతన్లాల్ పాసి, మహిళా మండల అధ్యక్షురాలు స్వప్న, మహేష్, తాతపూడి అనిల్, అఖిల్, అజయ్, ప్రియాంక, పద్మ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి

**జిల్లా క్రీడల అధికారి యం.పరంధామరెడ్డి**

**క్రీడలతోపాటు చదువులోనూ రాణించాలి**

**జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర రెడ్డి**

**జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ను అభినందించిన డి.వై.ఎస్.ఓ**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని మైదానంలో జరుగుతున్న జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ను జిల్లా యువజన, క్రీడలాధికారి ఎం.పరాధామరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఒలింపిక్ జండా ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో చాంపియన్లు గా నిలవాలని, చిన్న వయస్సు నుండి పిల్లలని క్రీడల పట్ల తల్లితండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. క్రీడా స్ఫూర్తితో ఛాంపియన్ల గా నిలిచి జిల్లాకు మంచి పేరు తెవాలని కొరారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర రెడ్డి క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహకాలను అందించటానికి కృషి ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. కిన్నెరసాని సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లడుతూ ఒక జిల్లా అథ్లెటు అంతర్జాతీయ, జాతీయ స్థాయి పతకాలు సాధించటం ద్వారా జిల్లా పేరు గుర్తింపొవస్తుందన్నారు. ఈ సందర్భముగా జిల్లా ఆదివాసి సమితి అధ్యక్షుడు పూనమ్ కృష్ణ దొర మాట్లడుతూ జిల్లాలో గిరిజన బాలబాలికల క్రీడలలో ప్రతిభ కలిగి ఉన్నారని వారిని క్రీడల వైపు నడిపించాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ను కొరారు.అనంతరము పోటీలలో విజేతలకు స్పోర్ట్స్ స్కూల్ హెడ్ మాస్టర్ లొడిగా రామారావు మరియు ఫిజికల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టాపు రాధాకృష్ణ అధ్యక్షత వహించగా,జిల్లా చీఫ్ కోచ్ పి.నాగేందర్ అధ్వర్యంలో అథ్లెటిక్ కోచ్ లు,జన్ను గిరి ప్రసాద్,డి.మల్లికార్జున,స్పోర్ట్స్ స్కూల్ కోచ్ ప్రసాద్, నాగరాజు,శ్వేత,ఎర్రయ్య పోటీలను నిర్వహించారు. జోరున వర్షం పడుతున్న కూడా ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 600 మంది అథ్లెట్లు పాల్గున్నారని,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు.ఈ పోటీల నుండి 40 మంది అథ్లెట్లు ను ఎంపికచేసి అగస్ట్ 3 వతేది హనుమకొండ లో జరగబోవు రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ మరియు ఆగష్టు 7 వతేది జనగాం లో జరగ బోవు రాష్ట్ర సబ్ జూనియర్ పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్పోర్ట్స్ స్కూల్ పిఈటి దొడ్డ అంజయ్య, వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, బాలు నాయక్, గంగారం పిడి బుగ్గ వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల పిడిలు, పి ఈ టి లు, పాటశాల సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులను అభినందించిన నరేష్ కుమార్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్లో ఖమ్మంకు చెందిన తిగుళ్ల వెంకట రమణ నూతన సొసైటీ అధ్యక్షులు, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన దెర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ ను శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో సంఘాలను, సేవా కార్యక్రమాలను బలోపేతం చేసి కుమ్మరులందరూ ఆర్థికంగా ఎదగటానికి తగిన తోడ్పాటున అందించాలని సూచించారు. తాజ్ కృష్ణ హోటల్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ నూతన సొసైటీ కార్యదర్శి డా.ఇలాసాగరపు ప్రసాద్ కుల శ్రేయోభిలాషి మిత్రులు మారుపాక యాకన్న పాల్గొని కులస్తుల ఐక్యత కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న నడిగొండ నరేష్ ప్రజాపతి ని అభినందించారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దుర్గారాశి వెంకన్న జన్మదిన వేడుకలు...





చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) - మాజీ ఎంపీటీసీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న జన్మదిన వేడుకలు ఏఐవైఎఫ్ మండల ప్రెసిడెంట్ లక్ష్మౌళి (డింపు) ఉపాధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి ఆపదలో నేనున్నానంటూ ఆదరించే మంచి మనిషి, ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడు మాజీ ఎంపీటీసీ దుర్గారాశి వెంకన్న జన్మదిన వేడుకలను మండలంలోని బాబు క్యాంప్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్కా నాగేష్ ప్రాంగణంలో ఏర్పాట్లు చేసి జన్మదిన వేడుకలు పండుగలా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దలు వెంకన్న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని సాలువాలతో సత్కరించారు. దుర్గ రాసి వెంకన్న చిత్రపటంతో ఏర్పాటు చేసిన భారీ కేకును అభిమానులు కార్యకర్తల సమక్షంలో వెంకన్న కేక్ కట్ చేశాడు. అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ వెంకన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన సాపంతి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దుర్గారాశి లక్ష్మి ,సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సహాయ కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ పోలమూరి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు ఎలుక చందర్ జొన్నలగడ్డ ప్రసాద్, జాస్ బుజ్జి, మల్లికార్జున ,నటరాజ్, మహిళ నాయకురాలు సంధ్యారాణి ,రజిని ,సౌజన్య, దేవి, ఏఐవైఎఫ్ యూత్ సభ్యులు తాళ్లూరి మణిదీప్, రాహుల్, నిశాంత్, విలియం, జిశాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి మైదాన్, రాజీవ్ పార్కుల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం ప్రగతి మైదానం, రాజీవ్ గాంధీ పార్కులోనిఅభివృద్ధి పనులను, కొత్తగూడెం శాసనసభ్యులు కోనంనేని సాంబశివరావు గురువారం పరిశీలించారు.ఈ క్రమంలో జరుగుచున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పనులను వేగంగా చేయాలనీ వారిని ఆదేశించారు. క్రీడాకారులు, వాకర్స్ ఎట్టి పరిస్థితుల్లో గాయలపాలు కావొద్దని ఇంకా కావాలంటే నిధులు ఏర్పాటు చేస్తానని తెలంగాణ రాష్ట్రంలోనే మన ప్రగతి మైదాన్ అత్యుత్తంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు. అనంతరం ఎమ్మెల్యే సరదాగా కాసేపు మైదానంలో వాకింగ్ చేస్తూ వాకర్స్ తో ముచ్చటించి వారికి మైదానంలో కావాల్సిన అవసరాలను అడగగా వారు చిన్నారులకు ప్రత్యేకంగా క్రీడావస్తులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా, మాజీ కౌన్సిలర్లు జములయ్య, బోయిన పల్లి విజయ్, సిపిఐ నాయకులు ఫయూమ్ , 13 డివిజన్ సిపిఐ కార్యదర్శి ఉల్లోజు వెంకట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**ఐటిఐ కాలేజీ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మారి చారి వెల్లడి**



**ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఈ నెల**

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)- ప్రభుత్వ,ప్రైవేటు ఐ.టి.ఐ.లు మైనారిటీ ఐ.టి.ఐ.లు ఆధునిక సాంకేతిక కేంద్రాలలో రెండవ దఫా ప్రవేశాలు ప్రారంభించబడ్డాయని ప్రభుత్వ ఐటిఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు.10 వ తరగతి, 8వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అభ్యర్థులు 01-08-2025 నాటికి కనీసం 14 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని, గరిష్ట వయోపరిమితి లేదని ఆయన తెలిపారు.ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని, అభ్యర్థుల కు ఒకే దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐ.టి.ఐ. /ఏటిసి కు వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపికయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. దరఖాస్తు విధానం: 22 నుండి 31వ తేదీ వరకు ధరఖాస్తు ఫీజు: రూ. 100/-చెల్లించి చేసుకోవాలని పేర్కొన్నారు.ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి తప్పనిసరిగా ఇవ్వాలని,దరఖాస్తులో ఇచ్చిన సమాచారం మారితే సీటు రద్దు అయ్యే అవకాశం ఉందని, మొదటి దఫాలో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డబ్బులు చెల్లించకుండానే ఆప్షన్లను మార్చుకో వచ్చని,మొదటి దఫాలో ధరఖాస్తు చేసుకోని అభ్యర్థులు రెండోవ దఫా లో కొత్తగా దరఖాస్తు చేసుకోగలరని,రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, మెరిట్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని, ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తగిన ధృవపత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ ల ఆధ్వర్యంలో పాల్వంచలోని పూర్ణ హోటల్ ప్రాంగణంలో, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్ లు మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నుండి బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ఆయనకు వెన్నంటి ఉండి నిత్యం అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు మున్సిపల్ శాఖ మరియు ఐటీ శాఖల మంత్రిగా పనిచేసి దేశంలోనే తెలంగాణను ఐటీ రంగంలో అగ్ర భాగాన నిలబెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికలలో వాగ్దానం చేసినటువంటి 6 గ్యారంటీలు, 420 హామీలను 20 నెలలు గడిచిన అమలు చేయకపోవడంతో నిత్యం ప్రజాక్షేత్రంలో నిలదీస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ప్రతిక్షణం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులకు నిద్ర లేకుండా చేస్తున్నారని ఒకపక్క కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాటం చేస్తూ మరోపక్క బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కెటిఆర్ పట్టుదల, కార్య దక్షత చూసి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనను అనుసరించాలని, 2028 లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పార్టీని అధికారంలోకి తెచ్చే వరకు ఆయన విశ్రమించరని, ఆయనతోపాటు మనమందరము కలిసి నడవాలని, రాబోయే రోజుల్లో కేటీఆర్ ఇంకా ఉన్నతమైన స్థానంలో ఉండి ఇంకా అత్యున్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, కాలేరు సింధు తపస్వీ, జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్, ఉప్పెర్ల పుల్లారావు, కాంపాటి ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి), పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, కుమ్మరి కుంట్ల వినోద్, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, దరిమెళ్ళ మురళీకృష్ణ, నయీమ్, అబ్దుల్, మధు, యశ్వంత్, గిరి, భార్గవ్, సాయిరాం, ఉమామహేష్, నాగ, వంశీ, హుస్సేన్, జంపన్న, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకలు




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో, పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో బీజేపీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొని, తాండ్ర వినోద్ రావు ఆయురారోగ్యంతో పాటు రాజకీయ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ కార్యకర్తలు, అభిమానులు హాజరైన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాండ్ర వినోద్‌రావు ప్రజలకోసం కట్టుబాటుతో పనిచేస్తున్నారని, ఇలాంటి నాయకులు ప్రజలకు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్, నాళ్ళ సోమసుందర్, ముస్కు శ్రీనివాస రెడ్డి, పోడియం బాలరాజ్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బాలగాని గోపి, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, అలువల సందీప్, భూక్యా వెంకట్, దున్నపోతుల రాజు, మాదారపు లక్ష్మణ్, మాలోత్ ప్రశాంత్, వీరన్న, కాల్వ ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కేటీఆర్ అంటేనే పేద ప్రజానీకానికి ఒక భరోసా అని, మాజీ జెడ్పీటిసి కొమరం హనుమంతరావు, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రంలో, మర్కోడు బొడ్రాయి సెంటర్లో బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం మాజీ జెడ్పీటిసి హనుమంతరావు సహకారంతో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగస్తులకు పండ్లు, ఫలాలు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా అధిష్టానం ఏ బాధ్యతల అప్పగించిన వాటిని విజయవంతంగా పూర్తి చేసి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంలో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజల మధ్య ఉండి ప్రజల అభిమానాన్ని పొంది జననేతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, రైతు సమన్వాసమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, రెండో వార్డు సభ్యులు మహమ్మద్ ఖయ్యూం, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వర్మ, ఆరిఫ్, జగన్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వేమూరి సత్యం, చిట్టి మల్ల బాబు, అంబోజు నారాయణ, యాసారపు బాబు, పొదిల రాము, దొడ్డి రాము, కంచర్ల ప్రసాద్, రవి, సోషల్ మీడియా సందీప్, బొమ్మెర ముసలయ్య, కీసరి రమేష్, యూత్ సభ్యులు అంబోజు తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి హమాలీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

### టియుసిఐ డిమాండ్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహాసభల పిలుపు మేరకు కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని, 282 జీవోని రద్దు చేయాలని, కనీస పెన్షన్ రూ 9వేలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ నెల 31న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు తెలంగాణ హమాలీ అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ, బ్రాంచి కమిటీ సమావేశం స్థానిక ఎల్లన్న భవనంలో జరిగింది. ఈ సమావేశంలో హమాలీ యూనియన్ సెక్రటరీ బోళ్ళ సీతారాములు పాల్గొని మాట్లాడుతూ హమాలీలకు సమగ్రమైన వేతన చట్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలి కార్మికుల సేవలను గుర్తించాలని కోరారు. ఏండ్ల తరబడి గిరిజన కార్పొరేషన్ లో (జిసిసి) పనిచేస్తున్న హమాలీలకు కనీస వేతనంగానీ సామాజిక భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేదు, ప్రభుత్వ రంగ సంస్థ ఈప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకి కనీస వేతనం చట్టబద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కొరకు ఈనెల 26న జిసిసి కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని హమాలీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 31న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బ్రాంచ్ కమిటీ సమావేశంలో, మోటం సంపత్ సందీప్ ఈసాల వెంకన్న చందర్ కంబాల బిక్షపతి, నాగేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### ఉపాధ్యాయ సంఘాల నాయకులు జోగ రాంబాబు, ఇస్లావత్ హథిరామ్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు యూఎస్పీసీ నాయకులు జోగా రాంబాబు, ఇస్లావత్ హాథిరామ్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయుల యొక్క అనేక రకాల సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వాటిని ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందన కరువైందని ఖండిస్తూ మూడు దశల వారీగా పోరాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈనెల 23,24 వ తారీఖున మండల స్థాయిలో తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కి మెమోరాండం పంపించేందుకు వినతిపత్రాన్ని అందించామన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్స్, డీఏలు, ఆర్థికపరమైనటువంటి అంశాలన్నీ వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్పిసి నాయకులు అగ్గి రామకృష్ణ, భోజ్య సురేష్, నాగేశ్వరరావు, రామయ్య భావుసింగ్, తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇమాం, మౌజన్‌లు ధృవీకరణ పత్రాలు జులై 31లోపు సమర్పించాలి

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకుబ్ పాషా



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మసీదుల్లో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్‌ల గౌరవ వేతనం కొనసాగించేందుకు వారు తమ ధృవీకరణ పత్రాలను ఈ నెల 31వ తేదీలోపు సమర్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, మసీదు కమిటీ నుంచి సర్వీస్ సర్టిఫికెట్ పత్రాలను కలెక్టర్ కార్యాలయంలోని వక్ఫ్ బోర్డు అధికారికి అందజేయాలని సూచించారు. పత్రాలు సమర్పించని యెడల గౌరవ వేతనాలు రద్దయ్యే అవకాశం ఉందని యాకూబ్ పాషా తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8520860785 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## 16 డివిజన్లకు కార్యదర్శిగా యూసుఫ్ ఏకగ్రీవ ఎన్నిక



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం 27వ సిపిఐ పట్టణ మహాసభ గురువారం విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో 3పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని 16 డివిజన్ల కార్యవర్గం ఎన్నిక జరిగింది. 3టౌన్ పరిధి 16 డివిజన్లకు కార్యదర్శిగా(సెక్రటరీ) మొహమ్మద్ .యూసుఫ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి 16 డివిజన్ల నూతన కార్యవర్గం, ప్రజానీకం శుభాకాంక్షలు తెలియచేసారు. అలాగే పాత 25 వార్డు నూతన 57 డివిజన్ ప్రజానీకం తరుపున శుభాకాంక్షలు తెలియచేసారు.

# ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ పాల్గొని మొక్క నాటి కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. రాబోయే కాలంలో ఎన్నికల వచ్చినా బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేయాలని, బిఆర్ఎస్ పార్టీ తరఫున నిలపడ్డ వారిని ఎవరినైనా గెలిపించాలని పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, మీసాల మురళీకృష్ణ,రవి వర్మ, పిచ్చయ్య, గణేష్, మారపాక తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజేష్, సాయి, షణ్ముక్, గూగులోత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ క్రీడాకారులకు టీ-షర్టుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర స్థాయి అండర్-14 బాక్సింగ్ స్టేట్ మీట్ ఈ నెల 25, 26, 27 తేదీలలో హైదరాబాద్ శేక్‌పేట్ గ్రౌండ్‌లో జరగనున్నది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా బాక్సింగ్ క్రీడాకారులకు టీ-షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యువత క్రీడలవైపు మొగ్గుచూపడం అభినందనీయం. ఇటువంటి కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, రాష్ట్రం తరఫున గర్వంగా నిలిపే ప్రతిభను వెలికితీస్తాయి," అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి పరంధామ రెడ్డి మాట్లాడుతూ, "భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమవుతుండటం గర్వకారణం. వారిని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలు మరింత మంచి ఫలితాలను ఇస్తాయి," అని అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, వాసిరెడ్డి మురళి, తోట రాజు, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, కోచ్ ఆర్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మెరిట్ స్కాలర్షిప్ అందించిన జీఎం కృష్ణయ్య



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) : సింగరేణి ఇల్లందు ఏరియా ఉద్యోగుల పిల్లల విద్య కొరకు అందిస్తున్న మెరిట్ స్కాలర్షిప్ ను ఏరియా జిఎం వీసం కృష్ణయ్య అందించారు. ఈ మేరకు జీఎం కార్యాలయంలో మెరిట్ స్కాలర్షిప్ ను భుక్య అరవింద్ తండ్రి భుక్య నాగేశ్వర్రావుకు ఏరియా జియం కృష్ణయ్య చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ సింగరేణివ్యాప్తంగా మెరిట్ స్కాలర్షిప్ అందించడంలో బాగంగా ఇల్లందులోని భుక్య నాగేశ్వర్రావు కుమారుడు భుక్య అరవింద్ ఏఐఐఎంఎస్లో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్నందుకు ఈ మెరిట్ స్కాలర్షిప్ అందించడం జరిగిందని జీఎం కృష్ణయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ఐర్య, ఎస్టి, ఎస్సీ అసోసియేషన్ రామారావు, కిషన్ ఇతర ఉద్యోగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే చేయాలి

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికలో పలు అవకతవకలు జరిగాయని నిజమైన పేదలకు న్యాయం చేసేందుకు రీ సర్వే చేయాలని బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల అధ్యక్ష,కార్యదర్శులు దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం చర్ల మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించే క్రమంలో అధికారులు అధికార పార్టీ నాయకులకు లోబడి అర్హులైన పేదలకు అన్యాయం చేశారని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులే బహిరంగంగా ప్రకటించారని అన్నారు. మొదటి విడతగా మంజూరైన 881 ఇండ్లలో అనర్హులను గుర్తించి వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని కోరారు. ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ నాయకులు ఉండటంవల్ల వారి ఇష్టానుసారంగా వారికి నచ్చిన వారికే ఇండ్లు ఇవ్వమని పైరవీలు చేశారన్నారు. డాబాలు ఉన్నవారికి కూడా అర్హుల జాబితాలో చోటు కల్పించారని, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తుల పేర్లు జాబితాలో రావడం అత్యంత దారుణమని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు కట్టుకున్న వారికి కూడా ప్రస్తుత జాబితాలో చోటు కల్పించారని మండిపడ్డారు. గడ్డి గుడిసెల్లో జీవిస్తున్న పేద వారిని గుర్తించకుండా కమిటీలు తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే



ప్రతిపాదించిన వారి పేర్లు మాత్రమే అర్హులుగా ప్రకటించారని, ప్రజా ప్రతినిధి ప్రజలందరినీ సమానంగా చూడక పేదలపై వివక్ష చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపును పారదర్శకంగా చేపట్టి అర్హులైన పేదలకు పక్క ఇల్లు కట్టుకునేలా చూడాలని కోరారు. మొదటి జాబితాను రీ సర్వే చేయాలని,రెండవ జాబితా తయారు చేసేటప్పుడు అధికారులు కాంగ్రెస్ నాయకులకు లోబడి పని చేసి అర్హులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం చర్ల ఎంపీడీవో ఈదయ్యకు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్, నెరబోయిన చంద్రశేఖర్, ఎస్సీ సెల్ నాయకులు తడికల బుల్లబ్బాయి, కొంబత్తిని రాము, బీసీ సెల్ నాయకులు గోరంట్ల వెంకటేశ్వరరావు, ఎడ్ల రామదాసు, రాట్నాల శ్రీరామ మూర్తి, కట్టం కన్నారావు, కేప గణేష్, సిద్దిరాజు, బట్ట కొమరయ్య, సంతపురి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నవతరానికి మార్గదర్శి దిక్సూచి కేటీఆర్..

- రుక్మాంగదర్ బండారి







కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా ఆదేశాల మేరకు గురువారం 35 వార్డులో బండారి యువత ఏర్పాటు చేసిన బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు బండారి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా బండారి మాట్లాడుతూ తెలంగాణ జాతి చైతన్యానికి చేతనకు నిలువెత్తు ప్రతీక కేటీఆర్ అని తెలిపారు. 60 ఏండ్ల కలను సకారం చేయడంలో తనదైన పాత్ర పోషించి నిలిపేందుకు ఐటి పరిశీల మున్సిపల్ శాఖ మంత్రిగా ఆయా రంగాల సమ్మిళితమై పురోగతిలో ఆయన చేసిన ఆవిరాల కృషి మర్చిపోలేనిదన్నారు. కాంగ్రెస్ ఆ సమర్థ పాలను చూశాక రాష్ట్రంలో గుర్రాలు ఎవరో గాడిదలు ఎవరు ప్రజలకు తెలిసిపోయిందని బండారి తెలిపారు. 6 గ్యారెంటీల పేరిట అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ అని వర్గాల ప్రజలు మోసం చేసిందన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి 20 నెలలైనా రుణమాఫీ లేదని, రైతు భరోసా పడటం లేదని, తులం బంగారం ఇవ్వడం లేదని, మహాలక్ష్మి పథకం లో రూ 2500లు ఇవ్వడం లేదని, అడ్డగోలు హామీలతో ప్రజల్ని మభ్యపెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తొలి తరం తెలంగాణ ఉద్యమకారుడు న్యాయవాది శాంతిరాం, బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పంది రాజు ఖాళీ పటాన్, మనోజ్, ఓం ప్రకాష్ పండిట్, మణికంఠ, భాలి ప్రవీణ్, పూర్ణ, జీ.మోహన్, నరసింహ, రమణ, రామకృష్ణ, బీ.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాశీ హుస్సేన్ సింగరేణి ప్రాంతానికి గర్వకారణం

## జాతీయ అవార్డు గ్రహీత కాశీ హుస్సేన్ సన్మాన సభలో రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవలవిజయవాడలో జరిగిన జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ అవార్డ్స్ కార్యక్రమంలో కొత్తగూడెంకు చెందిన పేదపాటి కాశీ హుస్సే న్ నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డును సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా అందు కున్నారు.ఈ సందర్భంగా నాయకులు ఐ ఎన్టియుసి గౌస్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ ఇంక్లైన్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి యూనియన్ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ పాల్గొని అవార్డు గెలుపొందిన కాశీ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కాశీ హుస్సేన్ జాతీయస్థాయిలో అవార్డు సాధించడం ఎంతో గొప్ప విషయమన్నారు. సింగరేణి కార్మిక వాడ నివాసి అయిన కాశీ హుస్సేన్ కార్మిక వాడ అయిన కొత్తగూడెం కరాటే శిక్షణ లో గత 35 సంవత్సరాల నుండి ఎన్నో వేలమందికి శిక్షణ ఇచ్చి ఎంతోమందిని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా తీర్చిదిద్దిన కాశీ హుస్సేన్ జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం ఆయన పట్టుదల, కృషికి నిదర్శనమన్నారు. ఇలాగే శిక్షణలు ఇస్తూ మరి ఎందరినో మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రజాక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్ అలీ, దుర్గా సింగ్, రామకృష్ణ, దుర్గాప్రసాద్, నిహారిక, రాజ్ కొమురయ్య, నరేష్, గోవర్ధన్, నర్సింగరావు,నాగమోహన్, ఆదినారాయణ, బిచ్చ, సత్యనారాయణ, మోహనరావు, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, రోగులకు బ్రెడ్లు పంపిణి చేసిన పార్టీ నాయకులు

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, అశ్వారావుపేట ఇంచార్జి మెచ్చా నాగేశ్వరావు, మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు పిలుపుమేరకు బిఆర్.ఎస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీర్) కి జన్మదిన సందర్భంగ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి సేవలందించి ప్రజల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేసుకుని, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు.కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఐటి, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధించగలిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకుల సమిష్టి కృషితో మెజార్టీ స్థానాలు గెలిపించుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రం లోగల ప్రభుత్వ ఆసుపత్రిలో



గర్భిణీ స్త్రీలు, రోగులకు బ్రెడ్లు పంపిణి చేశారు. అలానే ఆసుపత్రి అవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనగ పాటి సీతారాములు, తాండ్ర రాంబాబు, పుష్పాల చందర్ రావు, కొండవీటి రాజారావు, కోండ్రు సుందర్రావు, పుష్పాల సాయి ,పూరేటి నర్సింహా రావు, బైటి రాము, సూరం పుల్లారావు, గడ్డం బాబురావు, తానం కృష్ణ, పొక్కిలి రాజు, పుష్పాల హనుమంతు, ఊరపెద్ది వెంకన్న, సున్నం రాజు, పలగాని చిన్నకేశవులు, పద్దం వెంకటేష్, భూక్యా ధర్మ, తాటి రవి, బొర్రా సుధాకర్, గోలముడి బాల కృష్ణ, ఊకె అశోక్, నునావత్ రమేష్, కోర్స దుర్గా రావు, గండూరి ప్రమోద్, గొడ్ల భాష, బొర్రా రవి, రావుల కృష్ణ, పత్తి బిక్షం, జంజునూరి వెంకటేశ్వర్లు, కాంపాటి షోందు, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, తెల్లం నర్సింహారావు, కోండ్రు రమేష్, కీసరి బాబురావు, ఐతంరాజు నాగేశ్వరావు, యేసుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా టిబిజికెస్ కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్ రావు పాల్గొని కేక్ కట్ చేసారు,అనంతరం అయన మాట్లాడుతూ కేటిఆర్ ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కేంద్ర సంయుక్త కార్యదర్శి కిరణ్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శివకుమార్, సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ , మెయిన్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ జైపాల్, జెన్నీ, భూక్యా రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన నాయకులు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని గురువారం మండల కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్లో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి,మండల యువజన అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్టీ సెల్ నాయకులు పొంబోయిన సుధాకర్, మండల అధికార ప్రతినిధి డాక్టర్ రాము, గడ్డం వీరన్న, గంగాధరి ప్రమోద్, సనప రవి, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, మోకాళ్ళ అనిల్, కుంజ సుధాకర్, వాగబోయిన బాటయ్య, బొమ్మెర్ల శ్రీకాంత్, రామటెంకి అనిల్, గుండాల మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మోకాళ్ళ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం

### జిల్లా అధ్యక్షుడీగా పూనెం మంగయ్య ఎన్నిక



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ మంగళవారం పాల్వంచ పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో గుండాల మండలం నడిమిగూడెం గ్రామానికి చెందిన పూనెం మంగయ్యను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడి గా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పూనెం మంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో 40 శాతానికి పైన ఉన్నటువంటి యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఎంతోమంది యువకులు ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వైద్యం పేదవారికి అందని ద్రాక్షలా ఉందని వర్షాకాలం సంభవించడంతో అనేక వ్యాధుల బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ అన్ని సౌకర్యాలు పేద ప్రజలు కల్పించాలని కోరారు. ఈనెల 27న హైదరాబాద్ లో జరిగే పివైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

## ఎరువులు కొనుగోలు చేసిన వారికి ఉచిత బీమా పథకం వర్తిస్తుంది



### మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ

**గుండాల, సూర్య (మేజర్న్యూస్) –** ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఎసిఎస్)లో ఇఫ్కో ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు ఇఫ్కో టోకియో గ్రామీణ వ్యక్తిగత ప్రమాద బీమా "సంకట హరణ " ఉచిత భీమా పథకం వర్తిస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ తెలిపారు. రైతులు ఒక ఎరువు బస్తా కొనుగోలు చేస్తే రూ 10వేల వరకు ఉచిత భీమా వర్తిస్తుందని, అలాగే సుమారుగా 20 ఎరువు బస్తాలు కొనుగోలు చేస్తే రూ 2లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ఎక్కువ శాతం అంగవైకల్యం పొందిన వారికి 50 శాతం, తక్కువ శాతం అంగవైకల్యం పొందిన వారికి 25 శాతం ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఈ ప్రమాద బీమా సంవత్సరం వరకు వర్తిస్తుందని, రైతులు ఎరువుల కొనుగోలు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన సందర్భంగా చంద్రుగొండ మండల బిఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో మండలాల ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దారా బాబు ప్రధాన కార్యదర్శి సంగోండి రాఘవులు మాజీ వైస్ ఎంపిపి నరుకుల్ల సత్యనారాయణ, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరావు, భూపతి శ్రీను, జిల్లా నాయకులు మేడ మోహనరావు, భూపతి రమేష్, బడికల శ్రవణ్ కుమార్, బాద్షా ఉద్యమ నాయకులు గాదె లింగయ్య, గుగులోత్ రమేష్, చాపలమడుగు రామరాజు, నరుకుల్ల వాసు, సుంకర రామారావు ,జంపుల రాంబాబు, కల్లెం వెంకటేశ్వర్లు, మల్లెం వెంకటేశ్వర్లు ,హంజా, కక్కెర్ల వెంకన్న, పాండ్ల



అంజనరావు ,కేలోత్ శ్రీను ,ఇస్లావత్ వీరన్న, కొండ్రు రాజు, యూత్ నాయకులు పోచం హనుమంతురావు, మహమ్మద్ చోటు, సయ్యద్ యాకుబ్, గద్దల విజయ్, పోతురాజు, రాజా, జానపటి భద్రం, జానపాటి అనిల్, మంద అనిల్, యలమందల లక్ష్మణ్, యలమందల కిట్టు, బీమ్ జా నాయక్, లావుడ్యా బాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన బత్తుల సత్యనారాయణను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు గురువారం తెలిపారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.బి. దేవానాయక్, నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, మధురెడ్డి, లక్కినేని శ్యామ్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, సరిత, వీరభద్రం, బానోత్ భద్రు, సర్దార్, లక్ష్మయ్య, సుభాష్ చంద్ర బోస్, బండ్ల రజినీ, శివ, సంజయ్, తిరుపతి, బొడ్డు అశోక్, ఊకె రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ శంకర్, సుధాకర్, చెన్నయ్య, రాంబాబు, బన్సీలాల్, ఈశ్వర్, శంకర్, నరసయ్య, బాలకృష్ణ, కుమార్, సక్రు, లకావత్ శ్రీను, నరేందర్, సురేష్,వేణు సత్యం, నాని, శంకర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డి కలిసిన కాంగ్రెస్ నాయకులు




**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాల ఇంచార్జ్ దయాకర్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దయాకర్ రెడ్డిని కలిసి తిప్పనపల్లి గ్రామంలో పలు సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకలలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఇల్లందు నియోజకవర్గం మాజీ శాసనసభ్యురాలు బానోతు.హరిప్రియహరిసింగ్ నాయక్ గురువారంతెలిపారు.

# ఉపాధ్యాయులసమస్యలుపరిష్కరించాలి

## తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటియుఎస్ పిసిమూడు దశల పోరాటాలలోభాగంగా మొదటి దశలో టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి,ఉపాధ్యాయ,విద్యారంగ పెండింగ్ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ లంకపల్లి .వీరభద్రం కు వినత పత్రం అందజేసినట్లు గురువారం తెలిపారు. జిల్లా నాయకులు వి.వరలక్ష్మి,బి.కిషోర్ సింగ్, గూగులోత్. హరిలాల్ నాయక్ లుమాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం మారి, రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయులకు పిఆర్ సి ఇవ్వకుండా ,జాప్యం చేస్తున్నారని, పిఆర్ సి నివేదికను వెలువరించి, వెంటనే జూలై 2023 నుండి పిఆర్‌సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్, పిఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని,డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని,జీవో నెంబర్ 25ను సవరించాలని,ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు,40 మంది పిల్లలు దాటితే ఐదు గురు టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని,పెండింగ్లో



ఉన్న ఐదు డిఏ లలో కనీసం రెండు ఇవ్వాలని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ, సిపిఎస్ రద్దుచేసి ,పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని,కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని,బేసిక్ పే ప్రకటించాలని,మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని,కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలని,తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఆగస్టు 1న జిల్లా కలెక్టరేట్ ముందు, ఆగస్టు 23న హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.రామరాజు, పి.సమ్మయ్య, బి.మాన్సింగ్,డి.హరి కుమార్, ఏ.రామ్మూర్తి, బి.వెంకటేశ్వర్లు, కె.సుందర్, బి.రామచందర్,బి.వీరన్న,శంకర్ పాల్గొన్నారు.

# రాజయ్య నగర్‌లో దారుణ హత్య

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని సుబ్బంపేట గ్రామ పంచాయతీ పరిధిలో రాజయ్యనగర్‌లోని గురువారం తెల్లవారుజామున దారుణం జరిగింది. గ్రామానికి చెందిన మడకం భద్రయ్య (40) గురువారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురి అయ్యాడు . భద్రయ్య ఆయన నివాసంలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. భద్రయ్యపై కత్తులతో దాడి చేయడాన్ని గమనించిన అతడి భార్య లక్ష్మి అడ్డుకోవడంతో ఆమెపై కూడా దాడికి పాల్పడ్డారు.ఆమె కేకలు వేయడంతో



దుండగులు పరారయ్యారు. రక్తపు మడుగులో ఉన్న భద్రయ్యను కుటుంబ సభ్యులు చర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భద్రయ్యకు వైద్యాధికారి సాయి వర్ధన్ ప్రథమ చికిత్స నిర్వహించారు.మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. వైద్య చికిత్సలు నిర్వహిస్తుండగానే భద్రయ్య మృతి చెందాడు. చర్ల సీఐ రాజువర్మ, దుమ్ముగూడెం సీఐ బి అశోక్ లు రాజయ్య నగర్ లో ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.చర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా గత రెండేళ్ల క్రితం అదే గ్రామంలో ఇలాంటి తరహాలోనే ఒక వ్యక్తిని పదునైన ఆయుధాలతో చంపారు. ఛత్తీస్ఘడ్ నుండి వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న రాజయ్య నగర్ గ్రామ గిరిజనులు తమ గ్రామంలో హత్యలు జరగడంతో బ్ యా ం దో ళ్ న ల కు గురవుతున్నారు. రెండేళ్ళ క్రితం హత్య జరిగినప్పుడు ఆ హత్యను తొలుత మావోయిస్టులు చేసిన హత్యగా భావించినప్పటికీ చర్ల పోలీసులు దారుణం వెనుక ఉన్న సూత్రధారులను,పాత్రధారులను గుర్తించి కేసును ఛేదించారు.ప్రస్తుతం జరిగిన హత్యోదంతాన్ని కూడా చర్ల పోలీసులు త్వరలోనే ఛేదిస్తారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.